ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16
సంచిక 48

విజయవాడ, ఆగస్టు 18, 1975 సోమవారం

6 పేజీలు
25 పైసలు

122668
~~123741~~

ఉ చి త ం!

పాపము-పుణ్యము. నరకము - మోక్షము, మరణము - జీవము, శాపము-ఆశీర్వాదము. సందేహము-సమాధానములను గూర్చి దేవుని ప్రేమనుగురించి తెలిపే క్రీసు ప్రవచనాలు కలిగి అందమైన ఉచితంగా లభించే పుస్తకాలు మీరు కావాలనుకుంటే, మీ చిరునామా తెలుపుతూ వేరే ఒక పోను కార్డు వ్రాయండి. పోస్టు ఖర్చులు కూడ మేమే భరించి మీకు ఉచితంగా పుస్తకాలుపంపుతాము. మా అడ్రసు :

ఫార్ కార్నర్స్,
పోస్టుబాక్స్ : 315, విజయవాడ-2.
FAR CORNERS

ampro గ్లూకోస్

తింటే దాని శక్తిని పెంచే
ఆంప్రో గ్లూకోస్ బిస్కట్
వింటే దాని నోరూరించే
ఆంప్రో గ్లూకోస్ బిస్కట్
విదమిన్లన్నింటికి మారుపేరే
ఆంప్రో గ్లూకోస్ బిస్కట్

AMPRO FOOD PRODUCTS,
Hyderabad.

"బంగ్లాదేశ్ సంఘటనలకు చైనా ఏజెంట్లదే కొంతవరకు బాధ్యత"

పోలిష్ అధికార వార్తాసంస్థ ఆరోపణ

వార్సా, ఆగస్టు 17— బంగ్లాదేశ్‌లో సైనిక తిరుగుబాటుపై మొట్టమొదటిసారిగా తూర్పు ఐరోపాదేశమైన పోలెండ్ వ్యాఖ్యానించింది. ఈ సైనిక తిరుగుబాటుకు బంగ్లాదేశ్‌లోని అతివాదవర్గం, చైనా ఏజెంట్స్ కొంతవరకు బాధ్యులని పోలిష్ అధికార వార్తాసంస్థ ఇంటర్ ప్రెస్ ఆరోపించింది.

"దేశంలో రాజకీయప్రాబల్యం అణచివేయబడిన మితవాదవర్గంలోనూ అతివాద వర్గాలు, చైనా అనుకూల ఏజంట్స్ ఈ విద్రోహక చర్యలకు పాల్పడినాయి. హత్య, భీతావహ వాతావరణ సృష్టి విద్రోహక చర్యలులాంటి చర్యలకు ఈ శక్తులు పాల్పడినాయి" అని ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

పి.ఎ.పి. వార్తా సంస్థ సమాచారాన్ని పేర్కొంటూ పోలిష్ వార్తా సంస్థ ఆరోపణ చేసింది.

"బంగ్లాదేశ్ వినాశనానికి స్మెగ్లర్స్, స్మగ్లింగ్ మున్నగు చట్టవిరుద్ధ కార్యకలాపాలు దోహదం చేసినాయి".

పరితంగా దేశంలో ఏర్పడిన క్షీణ పరిస్థితులు సైనిక తిరుగుబాటుకు దారిచేసినాయని, ముజిబుర్ రహమాన్ హత్యకు లోండాకర్ ముస్తాక్ అహ్మద్ అధికారంలోకి రావడానికి దారితీసినాయని పోలిష్ వార్తా సంస్థ పేర్కొన్నది.

బంగ్లాదేశ్ అభివృద్ధికి ముజిబ్ చేసిన విశేష కృషిని ఆ వార్తా సంస్థ కొనియాడింది.

"ముజిబ్ అనంతరం అధికారంలోకి వచ్చిన వ్యక్తి దేశంలో సుస్థిరత తీసుకొని వచ్చి దరిత వర్గాల ప్రజలకు ఆశలు చిగురింపజేస్తాడేమో భవిష్యత్తు నిర్ణయించాలి" అని కూడా వ్రాసింది.

బిటన్‌లో దిగ్భ్రాంతి

లండన్, ఆగస్టు 17— బంగ్లాదేశ్‌లో సైనిక తిరుగుబాటు జరిగినదని, షేక్ ముజిబుర్ రహమాన్ హత్య గావింపబడిన వార్తతో బ్రిటన్‌లోని బంగ్లాదేశ్ ప్రజలు దిగ్భ్రాంతి చెందారు. కుటుంబంతోసహా ముజిబ్, ఆయన కుటుంబ సభ్యులతోసహా చంపివేయబడిన వార్త నిజమైతే బ్రిటిషు ప్రభుత్వం ప్రగాఢమైన సంతాపం చెందగలదని పేర్కొన్నది.

షేక్ కీర్తిప్రతిష్టలుగల గౌరవనీయుడైన నాయకుడని బంగ్లాదేశ్ అవతరణలో గణనీయమైన పాత్రవహించిన వ్యక్తి అని విదేశాంగ శాఖ ప్రతినిధి పేర్కొన్నాడు.

బంగ్లాదేశ్ రేడియో వార్తలను మించి ప్రభుత్వానికి ఢాకా పరిణామాలపై ఎట్టి సమాచారం అందలేదని. బంగ్లాదేశ్‌లో సుమారు 400 మంది బ్రిటిషు పౌరులు కలరని. వారందరు క్షేమంగా వున్నట్టు తెలుస్తున్నది.

కొత్త ప్రభుత్వాన్ని గుర్తించే ప్రశ్న ఉత్పన్నమవుతుందని. అయితే ఈ దశలో ఎట్టి నిర్ణయం గైకొన్నా నిర్ణయం తొందరపాటు అవుతుందని హెచ్చరించాడు.

బంగ్లాదేశ్ కొత్త ప్రభుత్వం తమకు విజ్ఞప్తి చేయవచ్చునని కూడా బ్రిటిషు వర్గాలు పేర్కొన్నాయి.

దేశంలో సర్వత్రా పేలుకొనిపోయిన అవినీతి ఆరోపణలద్వారా షేక్ అవామీ లీగ్ పార్టీలోని ప్రముఖ సభ్యులను బహిష్కరించిన అనంతరం సైనిక తిరుగుబాటు జరిగినట్టు ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

"ది టైమ్స్ వ్యాఖ్య"

బంగ్లాదేశ్‌లో దైనందిన జీవితానికి సముచితమైన భద్రత కుదుటగొల్పడం ఢాకాలో నూతన ప్రభుత్వం, తక్షణ బాధ్యత అని కూడా ఆంగ్లిక వ్రాసింది.

"హ్యూమనైట్" వ్యాఖ్య

పారిస్, ఆగస్టు 17— బంగ్లాదేశ్‌లో సైనిక తిరుగుబాటువల్ల అమెరికా కొంత సంతోషించవచ్చునని. అయితే విదేశాంగ మంత్రి కిసింజర్‌కు అత్యంత చిక్కులు ఏర్పడతాయని ఫ్రెంచ్ దినపత్రిక హ్యూమనైట్ నిన్న వ్రాసింది.

చైనా వార్తాసంస్థ వైఖరి

హాంకాంగ్, ఆగస్టు 17— ప్రత్యక్షంగా ఎలాంటి ప్రస్తావన లేకుండా చైనా అధికార వార్తాసంస్థ బంగ్లాదేశ్ సైనిక తిరుగుబాటు వార్తను ప్రచురించింది.

అయితే, తిరుగుబాటు జరిగినదంటూ వచ్చిన వార్త పీకింగ్‌లో ప్రజలకు హర్షదాయకమైనట్టు వివరించాడు.

బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితి అస్థిమితంగా వున్నదని లోగడ చైనా అధికారులు పేర్కొనగా, ప్రస్తుత పరిస్థితి ప్రశాంతంగా వున్నదని నవ చైనా వార్తా సంస్థ ప్రకటించింది.

పశ్చిమ దేశాల వార్తాసంస్థల సమాచారాన్ని ఉదహరిస్తూ కొత్త ప్రెసిడెంట్ ఖోండాకర్ అలీన విధానాన్ని అనుసరించవలసిన అవశ్యకతను ఉగ్గడించింది.

బంగ్లాదేశ్ అంతరంగిక వ్యవహారాలలో అన్యదేశాల జోక్యాన్ని క్షమించేది లేదని. అయితే, కొత్త ప్రభుత్వం ఇస్లాం దేశాలు, అలీన రాజ్యాలతో మైత్రీసంబంధాలను కొనసాగించవగలదని ఆయన స్పష్టంచేసినట్టు కూడా ఆ వార్తా సంస్థ వివరించింది.

విద్యుత్తీగ మీదపడి ఇద్దరు బాలికల మరణం

రాజకోట, ఆగస్టు 17— గుజరాత్‌లోని జునాగఢ్ జిల్లా పోర్‌బందర్‌లో రోడ్డు ప్రక్కన ఆడుకొంటుండగా విద్యుచ్ఛక్తి క్రిందటి రాత్రి మీదపడగా తొమ్మిదిసంవత్సరాల బాలిక, అయిదు సంవత్సరాల బాలిక మరణించారు. ఇంకొక ఏడు సంవత్సరాల బాలిక తీవ్రంగా గాయపడింది. ఆ బాలికను ఆస్పత్రిలో చేర్చారు. ఆమె పరిస్థితి తీవ్రంగా వున్నదని వార్త వచ్చింది.

బంగ్లాదేశ్ పరిణామాలకు పీకింగ్ వర్గాల హర్షం?

పీకింగ్, ఆగస్టు 17— బంగ్లాదేశ్‌లో మొన్న జరిగిన సైనిక తిరుగుబాటు పట్ల చైనా అధికార వర్గాలు సంతృప్తి వ్యక్తం చేయగలరని భావిస్తున్నారు.

ఈ తిరుగుబాటు చైనా-బెంగాలీ దౌత్య సంబంధాలకు దోహదం కాగలదని కొన్ని దౌత్య వర్గాలు పేర్కొంటున్నాయి.

శనివారం ఉదయం వరకు చైనా అధికార పత్రికలు బంగ్లాదేశ్ పరిణామాల గురించి ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు.

ప్రస్తుతం పీకింగ్‌లో పర్యటిస్తున్న స్కైర్‌హాక్ నాయకుడు పెయుసాంపక్ గౌరవార్థం ఉప ప్రధాని కింగ్‌హిషియాంగ్-పింగ్ విందుచేశారు. అయితే ఆ సందర్భంగా చేసిన ప్రసంగంలో బంగ్లా సైనిక తిరుగుబాటు ప్రస్తావన లేదు.

ఉపఖండంలో సోవియట్ సామ్రాజ్య విస్తరణ విధానానికి ఇండియా పాచికవలె వున్నదని. ఈ తిరుగుబాటు ఇండియా పాత్రకు వ్యతిరేకమైనదిగా చైనా భావించడం సహేతుకమే.

స్వల్పస్వవధిలో అరబ్ దేశాల గుర్తింపు

బీరూట్, ఆగస్టు 17— ఇస్లాం మతానుబంధమంటే ఖోండాకర్ ప్రకటించిన ఇస్లామిక్ రిపబ్లిక్‌కు స్వల్ప వ్యవధిలో మొత్తంమీద అరబ్ దేశాలన్నీ గుర్తింపదగంగా చెప్పవచ్చునని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రభుత్వం హూర్పువట్ల అరబ్ దేశాల పంతృప్తి మిలిటరీ ప్రభుత్వంపట్ల వైషమ్యంతో జనింపలేదని. కొత్త ప్రెసిడెంట్ ముస్తాక్ అహ్మద్‌కు ఇస్లాం మతం పట్లగల అనురక్తి, అరబ్ దేశాలతో సత్సంబంధాలు పెట్టుకొనాలన్నఆసక్తితో మాత్రమే తమ సంతృప్తికి కారణమని కూడా అరబ్ దేశాలు పేర్కొన్నాయి.

ముజిబ్ ప్రభుత్వానికి, అరబ్ దేశాలకు మధ్య సంబంధాలు మొత్తంమీద మక్కువగానే వున్నాయి. కడచిన సంవత్సరం డిశంబరులో ఇస్లాం దేశాల శిఖరాగ్ర సభ జరిగినపుడు బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లను అరబ్ దేశాల సాహచర్య సౌరక సంఘం సన్నిహితం చేసింది.

అప్పటి నుంచి బంగ్లాదేశ్ అరబ్ రాజ్యాల సంబంధాలు పెరిగినాయి.

బహిరంగంగా కమ్యూనిస్టు వ్యతిరేక

(మిగతా 3వ పేజీలో)

గోదావరి వరద తగ్గుదల

హైదరాబాద్, ఆగస్టు 17— గోదావరి వరద తగ్గుతున్నట్టు ప్రభుత్వానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. గోదావరి ఎగువ ప్రాంతంలోని భద్రావలం, ఇప్పుడు కూనవరంలో వచ్చిన వరద మట్టం తగ్గుతున్నట్టు సూచనలు కనిపిస్తున్నాయి. ధవళేశ్వరం నుంచి అందిన తాజా సమాచారం కూడా వరద తగ్గుతున్నట్టు సూచిస్తున్నది.

మహిళా సంక్షేమ సంస్థలకు సూపర్ బజార్ల అప్పగింత

జిల్లా కలెక్టరుకు ముఖ్యమంత్రి ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17— ఇక ముందు సూపర్‌బజార్ల నిర్వహణ బాధ్యత మహిళా సంక్షేమ సంస్థలకు అప్పగించాలని జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఆదేశించారు.

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా పూర్తిగా మహిళలు నడిపే నాలుగు సూపర్ బజార్లకు ప్రారంభోత్సవంచేస్తూ, మహిళా రిజిస్టర్లకు తమ నియోజకవర్గాలలో మహిళలచే సూపర్‌బజార్లను నడపడానికి చొరవ చూపించాలని అన్నారు.

సహకారసంఘాల రిజిస్ట్రార్ శ్రీ లక్ష్మీరెడ్డి చూపుతూ, త్వరలో గుంటూరు, విజయవాడ, విశాఖపట్టణం, విజయనగరం, కాకినాడ, వరంగల్లులలో ఆరు మహిళా సూపర్‌బజార్లను నెలకొల్పాలని జరుగుతుందని అన్నారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 17— రాష్ట్రపతి వద్రుద్దీన్ అలీ అహమ్మద్ మద్రాసు ప్రయాణం రద్దుచేసుకున్నారు. ఆగస్టు 23వ తేదీన ఆయన హైదరాబాద్ వచ్చేది రానిది కూడా ఇంకా అనిశ్చితంగానే వున్నది.

ఆదాయంపన్ను అధికారులు త్రిచూరు, కోజికోడ్‌లలోని రెండు కంపెనీలనుంచి అయిదున్నర లక్షల రూపాయల మేరకు నగదును జప్తుచేసినట్టు కొచ్చిన్ వార్త.



నేపాల్ విదేశాంగమంత్రి శ్రీ కృష్ణరాజ్ అర్యాల్ మొన్న న్యూఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో సమావేశం జరిపినప్పటి ఫొటో

త్వరలో పాకిస్తాన్‌తో బంగ్లాదేశ్ కొత్త ప్రభుత్వం చర్చలు: ఇస్లామాబాద్ వర్గాల వెల్లడి

ఇస్లామాబాద్, ఆగస్టు 17— బంగ్లాదేశ్ కొత్త ప్రభుత్వానికి, పాకిస్తాన్‌కు మధ్య సంబంధాలను సుహృద్భావపూరితం చేసికొనే విషయమై రానున్న కొలది వారాలలోనే చర్చలు ప్రారంభం కాగలవని ఇక్కడ దౌత్య వర్గాలు భావించాయి.

ప్రెసిడెంట్ ఖోండాకర్ ముస్తాక్ అహ్మద్ నాయకత్వాన ఢాకాలో ఏర్పడిన కొత్త ప్రభుత్వాన్ని నిన్న పాకిస్తాన్ వెనువెంటనే గుర్తించడాన్ని సాధారణ సంబంధాల పునరుద్ధరణకు మొదటినిర్మాణాత్మక చర్యగా ఈ వర్గాలు పేర్కొన్నాయి.

మొన్న సైన్యం తిరుగుబాటు జరిగిన తర్వాతబంగ్లాదేశ్‌లో ఏర్పడిన కొత్తప్రభుత్వాన్నిగుర్తించినమొదటిదేశం పాకిస్తాన్ అంతేకాకుండా పాకిస్తాన్ ప్రధాని శ్రీజుల్ ఏ. భుట్టో బంగ్లాదేశ్‌ను వెంటనే గుర్తించాలని ఇతర ముస్లిం దేశాలకు, తృతీయ ప్రపంచరాజ్యాలకు కూడా విజ్ఞప్తి చేశారు.

బంగ్లాదేశ్ పాకిస్తాన్‌తో చర్చలు జరపడానికి త్వరలోనే ప్రయత్నం జరపగలదని భావిస్తున్నారు.

ఇందుకోసం తొలి ప్రయత్నం లండన్‌లో జరగవచ్చునని, పాకిస్తాన్‌కు, బంగ్లాదేశ్‌కు మధ్య సంప్రతింపులకు లండన్ సంప్రదాయసిద్ధమైన కేంద్రంగా ఉంటూ వచ్చిందని ఈ వర్గాలు వివరించాయి.

బంగ్లా పరిణామాలపై పాక్ మంత్రివర్గం చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 17— బంగ్లాదేశ్‌లో పరిణామాలను పరిశీలించడానికి పాకిస్తాన్ మంత్రివర్గం రావల్పిండిలో నిన్న సమావేశమైనట్టు రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

ప్రధాన మంత్రి భుట్టో అధ్యక్షతన ఈ సమావేశం మూడు గంటలపాటు జరిగింది.

బంగ్లాదేశ్‌లో కొత్త ప్రభుత్వాన్ని పాకిస్తాన్ గుర్తించడాన్ని దేశంలో అన్ని వరాలవారు హర్షించారు.

సౌదీ అరేబియా, సూడాన్‌ల గుర్తింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 17— ప్రెసిడెంట్ ఖోండాకర్ ముస్తాక్ అహ్మద్ నాయకత్వం వహించిన బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని సౌదీ అరేబియా, సూడాన్‌లు గుర్తించినట్టు నిన్నరాత్రి వాయిస్‌ఆఫ్ అమెరికా ప్రకటించింది.

కొత్త ప్రభుత్వాన్ని పాకిస్తాన్ నిన్ననే గుర్తించింది.

సైనిక తిరుగుబాటులో ముజీబ్ సతీమణి కూడా మరణించారా?

న్యూఢిల్లీ, ఆగస్టు 17— ఢాకాలో మొన్న జరిగిన సైనిక తిరుగుబాటులో ముజీబ్ సతీమణి కూడా మరణించారని రాయిటర్ వార్తా సంస్థ ప్రకటించింది.

ఇస్లామాబాద్‌లోని దౌత్య వర్గాలకు అందిన ప్రదేశీకరించబడని వార్తలను రాయిటర్ పేర్కొన్నది.

తిరుగుబాటులో ముజీబ్ కుటుంబ సభ్యులు పెక్కుమంది చనిపోయినట్టు ఢిల్లీలోని దౌత్యవర్గాల సమాచారాన్ని విదేశ వార్తా సంస్థలు ప్రకటించాయి.

ప్రధాని ఆర్థిక కార్యక్రమం అమలుకు జిల్లాస్థాయి కమిటీలు

ఎ.ఐ.సి.సి.యోచిస్తున్నట్టు అజీజ్ ఇమామ్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 17— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలులో సహకరించడానికి, ప్రజలకు ప్రాతినిధ్యం కల్పించడానికి జిల్లా స్థాయిలో సంఘాలను నియమించే విషయమై అఖిలభారత కాంగ్రెసు కమిటీ పరిశీలిస్తున్నది.

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ అజీజ్ ఇమామ్ నేటి ఉదయం విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

అధికార, అనధికారుల మధ్య సమన్వయ సాధనకు ఉద్దేశించి ఈ కమిటీకి జిల్లా కలెక్టరు కార్యదర్శిగాను, ఒక అనధికారి అధ్యక్షుడుగాను వుండాలన్నది తాత్కాలిక అభిప్రాయంగా వున్నట్టు శ్రీ ఇమామ్ చెప్పారు.

అనధికారులలో కాంగ్రెసు సభ్యులే కాక, భావసారూప్యం కల ఇతర పార్టీల సభ్యులు, ఇండిపెండెంట్లకు కూడా ప్రాతినిధ్యం వుంటుందని. ఈ కమిటీల నియామకం, పనితీరు వంటి వివరాలలో సలహాకై ప్రతి జిల్లాకు ఒక సమన్వయకర్తను (కోఆర్డినేటర్‌ను) ఎ.ఐ.సి.సి. నియమించగలదని కూడా ఆయన చెప్పారు.

ప్రధాని ఆర్థిక కార్యక్రమం అమలులో ప్రజలు నిర్వహించే పాత్రపై అడిగిన ప్రశ్నలకు సమాధానంగా శ్రీ అజీజ్ ఇమామ్, ఇటీవలి కాలంలో ప్రజలలో క్రమశిక్షణ కనిపిస్తున్నదని, అంతేకాక, ప్రధాని ఆర్థిక కార్యక్రమంవల్ల దేశం ప్రగతిని సాధించగలదన్న దృఢ విశ్వాసం కూడా ప్రజలలో వ్యాప్తమవుతున్నదని అన్నారు.

కోఆపరేటివ్‌లు ఏర్పాటుచేయడం ద్వారా, ఉత్పత్తిని అధికం చేయడంద్వారా ధరలు తగ్గించడానికి కృషి జరుగుతున్నదని. క్రిందిస్థాయిలో కూడా ధరలు తగ్గించవలసిన అవశ్యకతను చిల్లర వర్తకులకు కాంగ్రెసు పార్టీ నొక్కి చెబుతున్నదని ఆయన చెప్పారు.

విలేకరులంతో జరిగిన ఈ సమావేశానికి న్యాయశాఖ మంత్రి శ్రీ అనిఫ్ పాషా, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ రహమత్ అలీ, సిటీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దమ్మాలపాటి రామారావు, ఉపాధ్యక్షుడు శ్రీ సజ్జా కోటి సూర్యప్రకాశరావు చౌదరి, కార్యదర్శులు శ్రీ ఉప్పులూరి మల్లికార్జున శర్మ, శ్రీ వై. వి. రాఘవరావు నాయుడు, స్థానిక నాయకులు పలువురు హాజరయ్యారు.

ఆ తర్వాత శ్రీ అజీజ్ ఇమామ్ ఇందిరా యూత్ ఆర్గనైజేషన్‌ను ప్రారంభించారు.

అనంతరం పట్టణ కాంగ్రెసు కార్యాలయంలో కాంగ్రెసు కార్యకర్తల మద్దేశించి ఆయన ప్రసంగించారు.

అసమర్థులైన అధికారులకు త్వరలో ఉద్వాసన

హైదరాబాద్, ఆగస్టు 17— రాష్ట్ర సర్వీసులలో అసమర్థులు, అవినీతిపరులైన ఉద్యోగులను వారం పది రోజులలో తొలగించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

తొలగింపుకు రాజ్యాంగం 311వ నిబంధన వల్ల కొన్నిఆటంకాలు వున్నా, వాటిని అధిగమించి తమ నిర్ణయాన్ని అమలుపర్చాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం వున్నట్టు తెలుస్తున్నది.

ఉద్యోగిని తొలగించడానికి మూడు మాసాల నోటీసు ఇవ్వటం, లేక మూడు మాసాల వేతనం ఇవ్వాలా అన్న సమస్యను కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఉద్యోగికి 50 సంవత్సరాల వయస్సు గాని, 25 సంవత్సరాల సర్వీసుగాని ఉన్నపుడు రిటైర్ చేసే అధికారం ప్రభుత్వానికి వుంది.

ప్రధాని పథకం అమలుకు సిటీ కాంగ్రెసు చర్యలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు17 — ప్రధాని ఆర్థిక కార్యక్రమాన్ని త్వరగా అమలు పరచడానికి మార్గాలపై నిన్న ఇక్కడ నగర కాంగ్రెసు కమిటీ, మహిళావిభాగం కార్యవర్గాలు, వార్డ్ కాంగ్రెసు అధ్యక్షులు కార్యదర్శులు, సిటీ లెజిస్లేటర్లు, మాజీ కార్పొరేటర్లు సమావేశమై చర్చించారు.

ఈ సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరింది.

సిటీ కాంగ్రెసు ప్రెసిడెంట్ శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో ప్రసంగించిన పెక్కుమంది కాంగ్రెసువారు సూచనలు చేశారు. వారిలో శ్రీయుతులు శ్యామ్‌రావు బి. భీమ్‌దేవ్, ఎన్. లక్ష్మీనారాయణ, కె. నీలారామయ్యగుప్త, పహబుద్దీన్‌అహ్మద్ ఎం. బాలయ్య, శ్రీమతి కడిడా ఆలమ్ కుండ్‌మేరి వున్నారు.

వార్డు కాంగ్రెసు కమిటీలను జంటనగరాలలో వేయడం జరుగుతుందని, ప్రజలకు ప్రధాని విధానాలను నచ్చజెప్పాలని సమావేశంలో తీర్మానించారు.

భద్రాచలంవద్ద గోదావరికి 90 లక్షలతో కరకట్ట

భద్రాచలం, ఆగస్టు 17— భద్రాచలంవద్ద గోదావరి నదికి 90 లక్షల ఖర్చుతో వరద కట్ట నిర్మించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్టు ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ గతరాత్రి ఇక్కడ విలేకరులకు తెలిపారు.

తాను ఇతర జిల్లా అధికారులతో కలిసి వరదముంపు ప్రాంతాలలోపర్యటించినట్టు ఆయన పేర్కొంటూ 15 గ్రామాలు గోదావరి వరదల తాకిడికి లోనయ్యాయని సుమారు 800 హెక్టార్లలో వేసిన పైర్లు వరద నీటిలో మునిగిపోయాయని అన్నారు. ఇప్పుడు గోదావరి వరద తగుముఖం పట్టడం ప్రారంభమైనదని కలెక్టర్ శ్రీ ప్రసాద్ చెప్పారు.

ధరల పెరుగుదల నిరోధానికి వినిమయదారుల తోడ్పాటు

—ముఖ్యమంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17— అత్యవసర పరిస్థితి తరువాత తగ్గిన ధరలు పెరుగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి వున్నదని, అందుకు వినిమయదారుల సహకార సంఘాలు తోడ్పడాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర వినిమయదారుల సహకార స్టోర్సు సమాఖ్య ఆధ్వర్యాన మౌలాలీలో నెలకొల్పిన పప్పులమిల్లు పోలీస్‌బ్యాగ్స్ తయారీ కర్మాగారం పనులు, మిర్చి మెదలైనవాటిని పిండిచేసే మరకు ముఖ్యమంత్రి ఈ ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో మొదటిది అయిన నిత్యావసర వస్తువులను వినిమయదారులకు సరసమైన ధరలకు సరఫరా చేసి, ధరలను అదుపులో పెట్టాలన్న సూత్రానికి అనుగుణంగా సహకార సంస్థలు వ్యవహరించి దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా వుండాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

సహకార రంగంలో కొత్త మిల్లులు నెలకొల్పేముందు వున్న మిల్లుల శక్తి సామర్థ్యతను పూర్తిగా వినియోగించుకోవలసి సలహా ఇచ్చారు.

స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రారంభించిన నాలుగు మహిళా సూపర్‌బజార్లను ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ నిత్యావసర వస్తువుల సంజీవిలో మహిళలకు భాగస్వామ్యం ఇవ్వాలని అన్నారు.

ఇకముందు గ్రామాలలోనెలకొల్పనున్న సూపర్‌బజార్లలో మహిళల నియామకానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

సభకు ముఖ్య అతిథిగా హాజరైన సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ప్రసంగిస్తూ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం దాని అమలులో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చూపుతున్న శ్రద్ధాసక్తులు ప్రశంసనీయమైనవని అన్నారు.

సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ టి. లక్ష్మీరెడ్డి ప్రసంగిస్తూ, రానున్న మూడు, నాలుగు మాసాలలో రాష్ట్రంలో 200 సూపర్‌బజార్లు నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.

అంతేకాక వినిమయదారుల సమాఖ్య ప్రధానకార్యదర్శి శ్రీ ఎ.జి. మదుర్ ఈ సందర్భంగా ప్రసంగిస్తూ రాష్ట్రంలో సహకారోద్యమం బాగా అభివృద్ధి చెందినదని అన్నారు.

రాష్ట్ర సమాఖ్య వర్సస్-ఇన్‌చార్జి, శాసనమండలి సభ్యుడు శ్రీ ఎన్. జనార్దనరావు స్వాగతం చెబుతూ ఈ మూడు యూనిట్ల నిర్మాణం నాలుగు సంవత్సరాల క్రితమే హర్షిఅయినా అవి అనివార్య కారణాలవల్ల పని ప్రారంభించలేదని, ఇప్పుడే ముఖ్యమంత్రి స్వయంగా ప్రారంభోత్సవం చేసినందుకు ఆనందంగా వున్నదని అన్నారు.

సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ డి. వెంకటేశ్వరరావు వివేదిక చదివారు.

కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీ సత్వర నిర్మాణానికి చర్యలు

—మంత్రి శ్రీ బత్తిన వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, ఆగస్టు 17— కాకినాడలో రసాయన ఎరువుల కర్మాగారం స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని, ఫ్యాక్టరీకి అవసరమైన భూములు, విద్యుత్తు, నీటి సప్లయిని సంజూరుచేసినట్టు రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు నేటి ఉదయం ప్రకటించారు.

షావాలెస్ కంపెనీతో కలసి ప్రభుత్వం స్థాపించే ఈ పరిశ్రమ త్వరలో ఏర్పడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ఫ్యాక్టరీ స్థాపనకు అవసరమైన భూములను ఇవ్వడం, నీరు, విద్యుత్తులను సప్లయిచేయడం ద్వారా ప్రభుత్వానికి కూడా భాగస్వామ్యం వుండాలని కేంద్ర ప్రభుత్వం కోరిందని, ఈ సమస్య ఆరిక మంత్రి పరిశీలనలో వున్నట్టు శ్రీ బత్తిన అన్నారు.

ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పాలన్న కృత నిశ్చయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని ఆయన ప్రకటించారు.

విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీ గురించి ఇటీవల వచ్చిన నిపుణుల అభిప్రాయం గురించిప్రశ్నించగా, సాధ్యమైనంతత్వరలో

(మిగతా 3వ పేజీలో)

విద్యతో పాటు పని అనుభవం ఇచ్చే పద్ధతి

ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర విద్యా మంత్రి నూరుల్ హసన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17— నెకండరీ విద్యాస్థాయిలో విద్యార్థులందరికి పని అనుభవం లభింపజేయడానికి కావాలని కోరే వారికి వృత్తి శిక్షణ ఇచ్చే ఏర్పాటు జరుగుతున్నదని తన శాఖకు అనుబంధమయిన సంప్రతింపుల సంఘంలోని పార్లమెంట్ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం విద్య, సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి ప్రొఫెసర్ ఎస్. నూరుల్ హసన్ నిన్న చెప్పారు.

ఈ కొత్త పద్ధతి ప్రకారం పని అనుభవంతో సాధారణ విద్యా శిక్షణ పదవ తరగతివరకు ఇస్తారు. 9, 10 తరగతులలో, ఆయా పాఠశాలలుండే ప్రాంతాలనుబట్టి ఒక వృత్తితో లేదా నైపుణ్యంలో శిక్షణ ఇస్తారు.

వారు కోరేవిషయంలో నెకండరీ విద్యాస్థాయిలో 20 శాతం విద్యార్థులకు వృత్తి శిక్షణ ఇవ్వవచ్చు.

హయర్ నెకండరీ స్థాయిలో 50శాతం విద్యార్థులకు వృత్తి శిక్షణ సౌకర్యం వుంటుంది. ఆయాప్రాంతాల అవసరాలకు అనుగుణంగా యీ కోర్సులు వుంటాయి. పదిరకాల వృత్తులు చేయగలిగినవాడుగా విద్యార్థులను ఈకోర్సులు తయారు చేస్తాయి. ఈ రకం కోర్సులలో కనీసం మూడేయినా వుండే మూడు విద్యా సంస్థలను ప్రతి జిల్లాలోను అయిదవ ప్రణాళిక ఆఖరికి ఏర్పాటుచేయాలని ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి చెప్పారు.

పరీక్షల విధానాన్ని సంస్కరించే ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం అమలు జరపే కృషిసాగిస్తున్నది. ఈ సంస్కరణలను కేంద్రప్రభుత్వం లోగడ రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫారసు చేసిందని సభ్యులకు ప్రొఫెసర్ హసన్ చెప్పారు. తమిళనాడు, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌వంటి కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే ఇందుకు అనుగుణమయిన చర్యలు తీసుకొన్నాయి.

ప్రాంతీయ ఇంజనీరింగ్ క

1975 ఆగస్టు 18 సోమవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర
శ్రావణ శుద్ధ ద్వాదశి: రా॥ 8-21
పూర్వాషాఢ: రా॥ 10-32
వర్జ్యం: ఉ॥ 7-10 నుంచి 8-52 వరకు
* * *
1975 ఆగస్టు 19 మంగళవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర
శ్రావణ శుద్ధ త్రయోదశి: రా॥9-43
ఉత్తరాషాఢ: రా॥ 2-33
వర్జ్యం: ఉ॥ 7-12 నుంచి 8-56 వరకు
మరల తె॥ 4-56 నుంచి

ఆంధ్రజ్యోతి
"తమసోమాజ్యోతిర్గమయ"

ఇస్లామీ దేశాలకు పాకిస్తాన్ విజ్ఞాపన

కలకత్తా, ఆగస్టు 17— బంగ్లాదేశ్‌లో కొత్త ప్రభుత్వాన్ని గుర్తించవలసిందిగా ఇస్లామీ దేశాలు, క్రమేణ దేశాలు పాకిస్తాన్ విజ్ఞప్తి చేసినట్టు బంగ్లాదేశ్ రేడియో నిన్న ప్రకటించింది.

బంగ్లాదేశ్‌లో కొత్త ప్రభుత్వాన్ని గుర్తించిన మొదటి దేశం పాకిస్తాన్ అని ఆరేడియో పేర్కొన్నది.

కొత్త ప్రెసిడెంట్ ఖాందాకర్ ముస్తాక్ అహ్మద్ నిన్న రాత్రి దాగా ప్రొద్దుపోయిన తరువాత చేసిన రేడియో ప్రసంగం విశేషాలను బంగ్లా రేడియో ప్రముఖంగా పేర్కొన్నది.

ఉపఖండంలో సాధారణ సంబంధాలు సాధనకు తాను పాటుపడగలనని రేడియో ప్రసంగంలో కొత్త ప్రెసిడెంట్ పేర్కొన్నాడు.

సడలించిన అనంతరం కర్ఫ్యూ తిరిగి విధింపు

షిల్లాంగ్, ఆగస్టు 17 — సైనిక తిరుగుబాటు అనంతరం మొన్న బంగ్లాదేశ్‌లో విధించిన కర్ఫ్యూను నిన్న ఉదయం సడలించారు. అటు తరువాత మధ్యాహ్నం తిరిగి విధించినట్టు ఢాకా రేడియో తిరిగి పేర్కొన్నది.

అహార ధాన్యాలను ప్రజలు కొనుగోలు చేసుకొనడానికి వీలుగా కర్ఫ్యూ సడలించారు.

కర్ఫ్యూ సమయంలో రోడ్లపై జనం, వాహనాలు రాకపోకలను కట్టుదిట్టంగా నిషేధించారు. అత్యవసర సర్వీసుల ఉద్యోగులను మాత్రమే రోడ్లపై అనుమతించారు.

నిన్నటికి రెండవ రోజున కూడా ఢాకా రేడియో విప్లవ గీతాలు, దేశభక్తి గేయాలను బెంగాలీలో ప్రసారం చేసింది.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమాన సర్వీసుల రద్దు

కలకత్తా, ఆగస్టు 17—కలకత్తా, ఢాకాల మధ్య సర్వీసులను నిన్నటికి రెండవ రోజున కూడా ఇండియన్ ఎయిర్‌లైన్స్ రద్దు చేసింది.

"నిర్వహణ సంబంధమైన కారణాల" వల్ల రద్దు చేసినట్టు ఎయిర్‌లైన్స్ ప్రకటించింది.

దేశం తూర్పు ప్రాంతంలో గల ప్రధాన ఆర్థిక కార్యక్రమానికి స్వతంత్రపార్టీ సభ్యుని మద్దతు

మైసూరాబాద్, ఆగస్టు 17—అఖిలభారత స్వతంత్రపార్టీ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ ఎస్. అనీఫ్ అలీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించినకొత్త ఆర్థిక కార్యక్రమం దళితవర్గాలలోనూ ఆశాజ్యోతిని వెలిగించిందని తెలియచేస్తూ ప్రధానమంత్రికి ఒక తాంతి వ్రాశాడు.

సంతోషకరమైన, ఆర్థిక నేరాలుచేసే వారిమీద దుందుడుకుగా వ్యవహరించే సంస్థలమీద ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను ఆయన ఆ తాంతిలో ప్రశంసించి, తన పార్టీ తరపున ప్రధాన మంత్రికి పూర్తి సహకారం లభిస్తుందని హామీ ఇచ్చాడు.

గ్రామీణ విద్యుదీకరణ సంస్థచే మరి రెండుపథకాలుమంజూరు

కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలలో

("ఆంధ్రజ్యోతి" వార్తలు)

హైదరాబాద్, ఆగస్టు 17— గ్రామీణ విద్యుదీకరణ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో మరి రెండు గ్రామీణ విద్యుదీకరణ పథకాలను మంజూరు చేసింది.

కరీంనగర్ జిల్లా ఛిడుదేవపల్లి గ్రామ, మహబూబ్‌నగర్ జిల్లా అత్కూరు గ్రామాలలో మూర్కెటింగ్, డ్యాయింగ్ కేంద్రాల అభివృద్ధికి విస్తరించిన ఈ పథకాలు రెండేళ్ళలో పూర్తయిన తర్వాత 22 గ్రామాలకు ప్రయోజనం చేకూర్చగలవు.

225 పంపుసెట్లను, 22 చిన్న పరిశ్రమలను విద్యుదీకరణ చేస్తాయి. ఇవికాక 649 ఇళ్ళు, వాణిజ్య సంస్థలను కనెక్షన్లు ఇస్తాయి. 200 వీధి దీపాలు వెలాయిస్తాయి.

గ్రామీణ విద్యుదీకరణ సంస్థ ఇప్పటికి రాష్ట్రంలో 4,500 గ్రామాలకు సంబంధించిన 81 పథకాలకు 36.41 కోట్ల రూపాయలకు పైగా ఋణ సహాయం చేసింది.

వీటిలో 38 పథకాలు వెనుకబడిన ప్రాంతాలలో పారిశ్రమిక, ఆర్థికాభివృద్ధికి తోడ్పడే పథకాలు.

పూర్తయిన తర్వాత ఈ 81 పథకాలు 52,800 పంపుసెట్లను 4,300 లఘుపరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తాయి.

ఇవికాక, రాష్ట్రంలో 2,16,000 ఇళ్ళకు, 48,000 వాణిజ్య సంస్థలకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుంది.

దుర్గ్ ప్రజలను భయపెట్టాలనే కుట్ర భగ్నం

17 మంది అరెస్టు

రాయపూర్, ఆగస్టు 17— ప్రజలను భయపెట్టాలని ఆనందమార్గీయులు, నక్సలైట్లు చేసిన కుట్రను దుర్గ్ పోలీసులు నిన్న భగ్నం చేశారని మధ్యప్రదేశ్ సమాచార, ప్రచారశాఖ అసిస్టెంట్ డైరెక్టరు విడుదల చేసిన ప్రకటనలో వున్నది.

ఇట్టి కుట్ర జరుగుతున్నదనే సూచనలగానే అయిదుగురు ఆనందమార్గీయులు, ముగ్గురు నక్సలైట్లు, తొమ్మిదిమంది వంతి ద్రోహులను పోలీసులు అరెస్టు చేశారని ఆ ప్రకటనలో వున్నది. మరే వివరాలు అందులో లేవుగాని, పోలీసు విహారం కొనసాగుతున్నదని ఆ ప్రకటన పేర్కొన్నది.

హుబ్లీలోని రైల్వేమార్షలింగ్ యార్డ్‌లో రక్షక్ ఉద్యోగి క్రిందటి గురువారం రాత్రి ఆత్మరక్షణకోసం కాల్పులు జరపగా వ్యాగన్ దోపిడిదారు ఒకరు మరణించారు.

"ఆత్యయిక స్థితి ప్రకటన నియంతృత్వ విన్యాసంకాదు"

—ప్రధాని శ్రీమతి గాంధి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17— అత్యయిక స్థితి "నియంతృత్వ విన్యాసాలలో ఒకటి కాదని" రాజకీయ నిస్సహాయ స్థితినుంచి బయటపడడంలో దేశానికి సహాయపడేందుకు రాజ్యాంగం ప్రసాదం తీసుకున్న చర్య అని విదేశాలలో భారతీయులు, భారత దేశం మిత్రులు అర్థంచేసుకొనడానికి యత్నించాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

ఇప్పటికే అది ప్రజలకు ఒక సూత్ర విశ్వాసం క్రమశిక్షణ అలవరించిందని "వీటిని సుస్థిరం చేసి," అభ్యున్నతి కృషి అన్ని స్థాయిలలోనూ ఇలోకంగా పాల్గొనడానికి ఉపయోగించుకోవానికి మనం యత్నించాలని ప్రధాన మంత్రి వివరించారు.

లండన్ నుంచి వెలువడే వార పత్రిక "ఇండియా వీక్లీ" స్వాతంత్ర్యోత్సవ సంచికలో ప్రచురణకు పంపించిన సందేశంలో, అరాచకం నుంచి దేశాన్ని కాపాడడానికి గట్టి చర్య అవసరం అయిందని శ్రీమతి గాంధి పేర్కొన్నారు. "ఇది నిజంగా కూటమి పనిచేయని పనిచేయని. అయితే దీని లక్ష్యం మన పరిపాలనవ్యవస్థకి ఆరోగ్యం చేకూర్చడం" అని అమె వివరించారు.

స్వరాజ్యోద్యమాన్ని ప్రతిపాదించిన మత సమానతను అహింసను మితవాద తీవ్రవాదులు, ప్రజాస్వామిక వ్యవస్థలో ఎన్నడూ ఎట్టి విశ్వాసంలేని వామపక్ష దౌర్జన్యవాదులతో చేరుకు కలిసే పరిస్థితి ఏర్పడిందని శ్రీమతి గాంధి అన్నారు.

అతివాదుల మధ్య ఒప్పందాలు చరిత్రలో మామూలేనని, కాని దురదృష్టవశాత్తు, అటూ, ఇటూ కాని కొన్ని మధ్యస్థ పార్టీలు నెహ్రూలరిజంలోను, ప్రజాస్వామ్యంలోను తమ విశ్వాసాన్ని విస్మరించి ఆ అతివాదులతో కలిశాయి.

ఈ కూటమి సజావయినది కాదు. ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగినంత పెద్దది కాదు కాని, అల్లకల్లోలం సృష్టించగలిగినంత పెద్దదే నని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

వాస్తవానికి ప్రజాతీర్పాన్ని కల్లోలపరచి, ప్రభుత్వాన్ని స్తంభింపజేసే ఉద్యమాన్ని దేశం అంతటా సాగిస్తామని వారు ప్రకటించారు. అట్టి ఉద్యమం ప్రారంభించారు.

అయితుంటే "ఇండియా సమగ్రతకు, ఐక్యానికి తీవ్రప్రమాదం ఏర్పడి వుండేది" అని అమె వివరించారు.

తమ ఎంతో ముఖ్యమయినవిగా పరిగణిస్తున్న సిద్ధాంతాలను భారతదేశం తోసి రాజంటున్నదని పశ్చిమ దేశాలలో వెలువడిన వ్యాఖ్యాన సంగతిని ప్రస్తావించి సందేశంలో ఇలా అన్నారు: "మా విశ్వాసాలు చాలా ప్రగాఢమయినవి. మా అంతరంగిక జీవితం చాలా ముఖ్యమయినది. అది అంత సులభంగా మారదు. ఒక జాతి సాంఘిక, రాజకీయ సంస్థలు ఆ జాతి తక్షణ అవసరాలకు దీర్ఘకాలిక అవసరాలకు తగ్గట్టు వుండాలన్న సంగతిని మమ్మల్ని విమర్శించే వారు అర్థం చేసుకోడం లేదు."

జంట నగరాల వార్తలు

మహిళా మహోదయం

("ఆంధ్రజ్యోతి" వార్తలు)

హైదరాబాద్, ఆగస్టు 17 — అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మొన్న "మహిళా మహోదయం" ప్రత్యేక కార్యక్రమాన్ని ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం రవీంద్రభారతిలో ఏర్పాటుచేసింది.

వెయ్యి సంవత్సరాల చరిత్రలో వివిధ రంగాలలో మహిళల పాత్రను రేఖామాత్రంగా వివరిస్తూ ఆయా రంగాలలో ప్రసిద్ధులైన 16 మంది మహిళలు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు.

ఈ కార్యక్రమాన్ని శ్రీ రాపూరి భరద్వాజ సమర్పించారు.

చరిత్ర ప్రసిద్ధులైన మహిళలు ఆంధ్రదేశ సాంఘిక, రాజకీయ రంగాలలో చేసిన కృషిని డాక్టర్ సరోజిని వివరించారు.

శ్రీమతి అమ్మన్న రాజా, కుమారి వాసిరెడ్డి సీతాదేవి, శ్రీమతి రజ్జాంగిన్లా, శ్రీమతి పి. యశోదారెడ్డి, యల్లాప్రగడ సీతాకుమారి, ఇల్లెందుల సరస్వతీదేవి, శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య, శ్రీమతి పద్మజ, శ్రీమతి అనందారావు ప్రసంగించారు.

ఐ. ఏ. ఎస్. పరీక్షకు 30 వేలపైగా దరఖాస్తులు

న్యూఢిల్లీ, ఆగస్టు 17— 1975 లో జరగనున్న ఐ. ఏ. ఎస్. పరీక్షకు హాజరు కావడానికి 30 వేలమంది పైగా దరఖాస్తులు పంపినట్లు యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ నిన్న ఇక్కడ ఒక ప్రకటనద్వారా తెలియజేసింది.

అక్టోబర్ ఆదునుంచి సవంబర్ అరవ తేదీవరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇంత సంఖ్యలో దరఖాస్తులు రావడం ఇదే ప్రథమం.

గుడివాడలో మున్నెన్నడు లేని ప్రయాణీకుల రద్దీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, ఆగస్టు 17—నిన్న ఇక్కడ ఆర్. టి. సి. బస్సుస్టాండులో ఇటీవలకు ఎన్నడు లేనంతగా ప్రయాణీకుల రద్దీ కనిపించింది. మధ్యాహ్నం రెండుగంటల నుంచి వేలాదిమంది ప్రజలు బస్సులకు బారకట్టి స్టాండులో నిలబడిపోయారు.

ఆర్.టి.సి. డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ ఎస్. జహీరుద్దీన్ ప్రత్యేక శ్రద్ధ తీసికొని పంపిన ఎక్కువ కర్కాయికి రెక్కు స్పెషల్ బస్సులు నడిపించారు. అన్నివైపులకు వెళ్ళే వారికి బస్సు సౌకర్యం కల్పించారు.

ప్రయాణీకుల రద్దీతగ్గిందనుకొని రాత్రి పది గంటల వరకు స్పెషల్ బస్సులు నడిపారు. డిస్ట్రిక్ట్ మేనేజర్ స్వయంగా తగ్గర పుండి బస్సులు నడిపించారు.

గుడివాడ బస్సుస్టాండు నుంచి ఇంతమంది ప్రయాణీకులు ఒకే రోజున ఇటీవలకు ఎన్నడు ప్రయాణం చేయలేదని అధికారులు చెప్పారు. అధికారులు, ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్ల ప్రయాణీకుల తడ్డీని తొలగించడం సాధ్యమైంది.

జాతీయ సేవా పథకం

హైదరాబాద్, ఆగస్టు 17— హైదరాబాద్ జిల్లా హయత్‌నగర్ మండలం పంపాపేట గ్రామంలో మొన్న ఆదివారం జాతీయ సేవా పథకం విధానాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ కట్టం శ్రీరామమూర్తి ప్రారంభోత్సవం చేశారు.

సమితి అధ్యక్షుడు శ్రీ సుదర్శనరావు అధ్యక్షత వహించారు.

ఈ శిబిరంలో నాగార్జున ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన పదుమంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటున్నారు.

పంపాపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం ఈ శిబిర కార్యక్రమాల లక్ష్యం.

నాగార్జున ఇంజినీరింగ్ కాలేజీ కార్యదర్శి శ్రీ గోవిందనారాయణమూర్తి స్వాగతం చెప్పారు.

హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో 500 ఎమ్. ఏ. ఎక్స్‌రే యంత్రానికి గవర్నరు శ్రీ ఎన్. టీజులరెడ్డి ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యాన్ని ఎడమవైపున, ఎక్స్‌రే యంత్రాన్ని కుడివైపున ఫొటోలో చూడవచ్చు. ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లును కూడా ఫొటోలో ఎడమవైపున చూడవచ్చు

ప్రతిభావంతులైనవారికే బి.ఇడి. కోర్సులో అడ్మిషన్లు

రాష్ట్ర కళాశాల ప్రిన్సిపాల్స్ సమావేశంలో విద్యా మంత్రి శ్రీ మండలి సూచన

హైదరాబాద్, ఆగస్టు 17—బి. ఇడి. కోర్సులలో అభ్యర్థులను చేర్చుకొనడానికి ముందు చాలా కట్టుదిట్టంగా పరీక్ష జరగాలని, వృత్తిలో శిక్షణబుద్ధి కలవారిని మాత్రమే చేర్చుకొనాలని విద్యా మంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణారావు నిన్న సూచించారు.

రాష్ట్రీ కళాశాల అధ్యాపకుల సదస్సు ప్రారంభోత్సవ సందర్భంలో, పరీక్షలు, అడ్మిషన్ నిబంధనలన్నీ ఒకే విధంగా వుండవలసిన అవశ్యకత కలదనుకూడా అయన వర్ణించారు.

నాగార్జునసాగర్ విధానం, సమగ్రవిద్యా విధానాన్ని ప్రవేశపెట్టడంలాంటి పెద్దపెద్ద రంగాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అగ్రగామిగా వుండడంవల్ల పశ్చిమ బెంగాల్ విద్యా మంత్రి శ్రీ మృత్యుంజయ బెనర్జీ హర్షం వ్యక్తంచేశారు.

పోలీసుచే కమ్యూనిటీ హాల్ నిర్మాణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, ఆగస్టు 17— ఇక్కడికి సుమారు 25 కిలోమీటర్లలోని సంతికొత్తపల్లి దాగా గ్రామంలో మహాత్మా సుబ్బారెడ్డి హరిజనవాడలో కమ్యూనిటీ హాలును పోలీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సి. రాఘవేంద్రరావు స్వాతంత్ర్య దినోత్సవంనాడు శంకుస్థాపన చేశారు. శ్రమదానంతో పోలీసులు ఈ కమ్యూనిటీహాలును నిర్మిస్తారు. వారిలో సహకరించవలసిందిగా గ్రామంలోని ప్రజలకు డి. ఐ. జి. శ్రీ రాఘవేంద్రరావు విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. కోసల్‌రామ్ సభకు అధ్యక్షత వహించి చట్టాన్ని ఉల్లంఘించే వారిని పట్టుకునేందుకు పోలీసులు మామూలుగా గ్రామాలకు వస్తారు గాని ఇప్పుడు శ్రమదానం చేయడానికి వారు వచ్చారన్నారు. పోలీసు కృషిలో సహకరించవలసిందిగా గ్రామస్థులకు విజ్ఞప్తి చేసి, కమ్యూనిటీ హాలు నిర్మాణం ఖర్చులో సగం ప్రభుత్వం భరిస్తుందని జిల్లా కలెక్టరు ప్రకటించారు.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి. శ్రీనివాసరావు సభికులకు స్వాగతం చెబుతూ, ప్రజలకు, పోలీసులకు మధ్య సన్నిహిత సంబంధాలు పెంపొందించడం ఈ పథకం లక్ష్యమని వివరించారు.

కానిస్టేబుళ్ళు శ్రీ మద్దాడు సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ కర్నూలు జిల్లాలో నేరాలు తగ్గాయన్నారు.

తమకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తామే సాగుచేయవలసిందిగాను, ప్రభుత్వానికి చెల్లించవలసిన డబ్బులాయిదాలను విడవకుండా చెల్లించవలసిందిగాను హరిజనులకు సంతికొత్తపల్లి సమితి అధ్యక్షుడు శ్రీ ఐ. తిమ్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

శ్రీ టి. దేవరాజ్ విజ్ఞప్తులు సమర్పించారు. పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ రాజీవ్ వందన సమర్పణ చేశారు.

విజయవాడలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

విజయవాడ, ఆగస్టు 17— ఇటీవల స్థానిక ఇందిరా యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యాన జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ అనీఫాషా, ఇటీవల ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమానికి కాంగ్రెసు కార్యకర్తలు, ముఖ్యంగా యువకులంతా అండదండలుగా వుండి ఆ కార్యక్రమం అమలుకు కంకణం కట్టుకోవలసి నన్నారు.

ఏకీభవ వాక్యలనుంచి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలుకూడా సమావేశంలో మాట్లాడారు.

తొలుత ఇందిరా యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శ్రీ ఎం. కె. బేగ్ స్వాగతం పలికారు. చివరలో వందన సమర్పణం కార్యదర్శి శ్రీ నారింశెట్టి కనకరావు చేశారు.

తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే హస్తకళల ప్రదర్శన

రాజధాని లేఖ

ప్రకృతికి ప్రతికృతిగా, భావనాశక్తితో కళానైపుణ్యంహొయలు పరిఢవించి చేతిలో చిత్రించడం హస్తకళ. హస్తకళా నైపుణ్యం ధారణీయ నాగరికతను విస్తృతం చేస్తుంది. పరంపరాగతంగా తెలుగువారి కళానైపుణ్యం రాణించినది.

కళానైపుణ్యం వంశానుక్రమంగా, ఒకరినుంచి మరొకరికి సంక్రమించింది. నైపుణ్యం, భావన, సాంకేతిక స్వభావం వారి రక్తంలో ఇమిడిపోయింది. వారి కృషిలో పనితనం వున్నది.

రాయితైన, చెక్కతైన, ఉక్కుతైన, ఇత్తడితైన బొమ్మలను చిత్రించడం మనవారికి నూత్న.

అవసరాలు కళకు కొత్త పంథాలు ప్రోత్సహిస్తాయి. వారి, వారి కళాంతరంగ హృదయాలు సంప్రయోగాలు అనుగుణంగా పుంజమని నిరోధిస్తాయి. నేటికళాకారుల హృదయం:

ఏ చారిత్రక ప్రదేశాన్ని త్రవ్వినా కని పించేవి మందల పెంపులే: అడవులే. అయితాలే—వాటిలోనూ కళా నైపుణ్యం ప్రస్ఫుటమవుతుంది.

అది మన కళాపాపినతకు నిదర్శనలు: ఆ కాలంలో ప్రతి ఇల్లు ఒక కళావాటిక అని రూపొందిస్తాయి.

మరి ఇప్పుడో—ప్రతుకు పెళ్ళూరు దడుచు ఒక కళ: అయినా మన కళలు ఇంకా చావలేదు. దేశమంతటా అర్థచా, ఇర్థచా పనిచిస్తేలవలె వెలుగేయ, మెరుపుమిరుపుమంటూ ప్రకాశిస్తున్నాయి.

మన హస్తకళలను ప్రస్తుతం విదేశీయులు అమితంగా అభిరుచి చూపుతుంటారు. ధారణీయ కళాఖండాలను గ్యాలరీలలో, దర్శనాలలో ఇవ్వడం

ముజిబుర్ రహమాన్ విషాదకర మరణంపట్ల "ప్రగాఢ సంతాపం"

ఉపఖండంలో స్నేహ, సహకారాలే మన ఆశయమని

భారత ప్రభుత్వ ప్రతినిధి పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 16— షేక్ ముజిబుర్ రహమాన్ విషాదకర మరణం పట్ల భారత ప్రభుత్వం నేడు "ప్రగాఢమైన విచారం" వ్యక్తపరచింది.

బంగ్లాదేశ్‌లో రాజకీయ నాయకులు, వారి కుటుంబాల సభ్యుల హత్యలు భారత ప్రభుత్వానికి "తీవ్రమైన దిగ్భ్రాంతి" కలిగించాయని అధికార ప్రతినిధి నేటి సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌లో నిన్న సంభవించిన సైనిక తిరుగుబాటుపై అధికారికంగా వ్యాఖ్యానిస్తూ "బంగ్లాదేశ్‌లోని పరిణామ వార్తలను భారతప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని" ఆయన అన్నారు.

ఒక పొరుగు దేశంలో సంభవిస్తున్న రాజకీయ పరిణామంపట్ల భారత దేశం అనాసక్తంగా వుండజాలదని. అయినా అవి "బంగ్లాదేశ్ అంతరంగిక వ్యవహారాలు" అని ఆయన అన్నారు.

ఉపఖండంలోని దేశాల మధ్య "సఖ్యత, సహకారాలే" భారత దేశ ఆశయమని ఆయన పునరుద్ఘాటించారు.

ఈ ఆశయ సాధనకు భారతదేశం కృషి కొనసాగింపగలదని అధికార ప్రతినిధి ఉద్ఘాటించారు.

అధికార ప్రకటనలో ఇంకా యీ క్రింది వివరాలున్నాయి.

"బంగ్లాదేశ్‌లో రాజకీయ నాయకులు వారి కుటుంబాల హత్యల వార్తలు తీవ్రమైన దిగ్భ్రాంతి కలిగించాయి. బంగ్లాదేశ్ విమోచనోద్యమ పోరాటానికి అచంచలంగా, ధైర్యంగా నాయకత్వం వహించిన షేక్ ముజిబుర్ రహమాన్ విషాదకర మరణం మాకు ప్రగాఢమైన సంతాపం కలిగించింది. సమకాలీన అసాధారణ వ్యక్తులలో ఆయన ఒకరుగా అత్యంత గౌరవభావం కలిగిఉన్నాము."

ముజిబ్ భౌతికకాయానికి అంత్యక్రియలు

కలకత్తా, ఆగస్టు 16—నిన్న దారుణ హత్యకుగురైన బంగ్లాదేశ్ అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రహమాన్ భౌతిక కాయాన్ని సంపూర్ణ అధికార లాంఛనాలతో నేడు ఆయన స్వస్థలమైన తుంగిపారా గ్రామంలో ఖననం చేశారని బంగ్లాదేశ్ రేడియో ప్రకటించింది.

ఢాకానుంచి అగ్రామానికి ఆయన మృత దేహాన్ని తీసుకుపోయారని రేడియో పేర్కొన్నది.

ఢాకా, కలకత్తా మధ్య టెలిగ్రాఫ్, టెలికమ్యూనికేషన్లు నిన్నటివరెనే నేడు కూడా విచ్ఛిన్నమయే వున్నాయి.

ఉభయదేశాల మధ్య విమానాల రాకపోకలు నిరవధికంగా నిలిపివేశారు.

బంగ్లాదేశ్ భూభాగంమీదుగా విమానాల రాకపోకల కొనసాగుతున్నాయి.

హెల్సింకీలో జరిగిన యూరప్ భద్రతా సభలో పాల్గొంటున్న 35 దేశాల ప్రతినిధులు

బంగ్లాదేశ్‌లో పగలు కర్ఫ్యూ ఉపసంహరణ

రైలు, విమానం, పడవ సర్వీసులను తిరిగి ప్రారంభిస్తున్నట్టు ఢాకా రేడియో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 17—బంగ్లాదేశ్‌లో నేడు పగలు కర్ఫ్యూను ఉపసంహరించుకొన్నట్టు ఢాకా రేడియో ప్రకటించింది.

క్రిందటి శుక్రవారం ఉదయం సైన్యం తిరుగుబాటుచేసి, ముజిబ్ ప్రభుత్వాన్ని కూలద్రోసి, అధికారాన్ని హస్తగతంచేసి కొన్న తర్వాత మొత్తం బంగ్లాదేశ్‌లో విధించిన పూర్తి కర్ఫ్యూను నిన్న మూడు గంటలపాటు సడలించారు.

రైలు, విమానం, పడవ రవాణా సర్వీసులు నేడు తిరిగి ప్రారంభమౌతున్నాయని రేడియో తెలియజేసింది. అయితే, కలకత్తాకు బంగ్లాదేశ్ విమానాల ప్రయాణాల గురించి ఈ రేడియో ఎట్టి ప్రస్తావన చేయలేదు.

విదేశాలలోని బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాలో విదేశాంగశాఖ సంప్రతింపులు ప్రారంభించినట్టు ఈ రేడియో తెలియజేసింది.

టాంగి, నారాయణగంజ్, చిటగాంగ్, ఖుల్నాలతో సహా ఢాకా నగరంలో కర్ఫ్యూ నేటి సాయంత్రం ఆరు గంటల నుంచి రేపు ఉదయం ఆరు గంటల వరకు అమలులో వుంటుంది.

సూడాన్, సౌదీఅరేబియాలకు బంగ్లాదేశ్ కృతజ్ఞతలు

బంగ్లాదేశ్‌లో కొత్త ప్రభుత్వాన్ని గుర్తించినందుకు సూడాన్, సౌదీఅరేబియాలకు బంగ్లాదేశ్ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలియజేసింది. పాకిస్తాన్‌తో సహా మూడు దేశాలు ఇప్పటికి బంగ్లాదేశ్ కొత్త ప్రభుత్వాన్ని గుర్తించాయి.

కలకత్తాలో చిక్కుకొనిపోయిన బంగ్లా పౌరులు

కలకత్తా, ఆగస్టు 17— ఇండియా నుంచి ఢాకాకు నడిచే విమానం సర్వీసులు ఆగస్టు 15 వ తేదీనుంచి రద్దు అయిన కారణంగా అక్కడికి వెళ్ళవలసిన దాదాపు 300 మంది బంగ్లాదేశ్ పౌరులు కలకత్తాలో చిక్కుకొనిపోయారు. మరి 33 మంది బంగ్లా పౌరులు బ్యాంకాక్‌లో ఆగిపోయారు. వారు డబ్బు లేకపోవడంవల్ల పెక్కు ఇబ్బందులకు లోనౌతున్నారు.

బ్యాంకాక్‌నుంచి నిన్న రాత్రి ఇక్కడికి వచ్చిన బంగ్లాదేశ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎం. నయీమ్ అక్కడ నిలిచిపోయిన బంగ్లాదేశ్ పౌరులకు తన వద్ద వున్న కొన్ని డాలర్లు ఇచ్చివచ్చారు.

జస్టిస్ శ్రీ ఎ. ఎం. నయీమ్ బంగ్లాదేశ్ న్యాయశాఖ కార్యదర్శి శ్రీ ఎం. హెచ్. రహమాన్‌తో కలిసి బ్యాంకాక్ నుంచి ఢాకాలో సంప్రతింపడానికి సాధ్యపడనందున నిన్నరాత్రి ఎయిర్ ఇండియా విమానంలో ఇక్కడికి చేరారు. వారిద్దరు కలకత్తాలోనే వున్నారు. వారు ఇక్కడి నుంచి ఎక్కడికి వెళ్ళేదీ ఇంకా తెలియరాలేదు.

ఢాకా యూనివర్సిటీ పరీక్షల వాయిదా

కలకత్తా, ఆగస్టు 17— వచ్చేవారం ప్రారంభం కావలసిన ఢాకా యూనివర్సిటీ పరీక్షలు తిరిగి ఉత్తరువులు జారీచేసే వరకు వాయిదాపడినట్టు బంగ్లాదేశ్ రేడియో ప్రకటించింది.

డాక్యుమెంటరీల ప్రదర్శన నిలుపుదల

కలకత్తా, ఆగస్టు 17— ఆగస్టు 14వ తేదీవరకు బంగ్లాదేశ్‌లో నిర్మించిన అన్ని న్యూస్‌రీల్స్, డాక్యుమెంటరీల ప్రదర్శనను రద్దుచేసినట్టు నిన్న రాత్రి బంగ్లాదేశ్ రేడియో ప్రకటించింది.

బంగ్లాదేశ్‌లో ఇండియా హైకమిషనర్

కలకత్తా, ఆగస్టు 17— బంగ్లాదేశ్‌లోని ఇండియా హైకమిషనర్ శ్రీ సమర్ సేన్ ఢాకా వెళ్ళే నిమిత్తం దిల్లీనుంచి నిన్న రాత్రి ఇక్కడకు వచ్చారు.

కలకత్తా, ఢాకాల మధ్య విమానం సర్వీసులు నిచ్చివ్వబడిన కారణంగా శ్రీ సేన్ ఢాకా కార్యక్రమంఏమిటో వెంటనే తెలియరావడంలేదు.

తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల సమాఖ్య ప్రధాని నూతన ఆర్థిక కార్యక్రమంపట్ల పూర్తి మద్దతు ప్రకటించినట్టు మదురై వార్త.

నల్గొండలో పోలీసులకు కుట్టుమిషన్ల పంపిణీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సూర్యాపేట, ఆగస్టు 17—నల్గొండలో పోలీసు కుటుంబాలకు 48 వేల రూపాయలు ఖరీదు చేసే నూరు కుట్టుమిషన్లను ఇటీవల పంపిణీ చేశారు. దీనికి అవసరమైన డబ్బును హైదరాబాద్ స్టేట్ బ్యాంకికి నల్గొండ బ్రాంచి సమకూర్చింది. ఈ డబ్బు 20 వాయిదాలలో తిరిగి చెల్లించవలసి వుంటుంది.

ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించిన వరంగల్లు డి.ఐ.జి. శ్రీ టి. పున్నయ్య మాట్లాడుతూ పోలీసుల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి సంక్షేమ సంస్థలు, ఆర్థిక సంస్థలు, పరపతి సంస్థలు తగుసహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్‌లో కాలిబాటల నుంచి తొలగింపబడిన కూరగాయల వ్యాపారులకు పునరావాస సౌకర్యాలు కల్పించే నిమిత్తం తమ బ్యాంకి 96 వేల రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందజేసినట్టు హైదరాబాద్ స్టేట్ బ్యాంకికి చెందిన శ్రీ మాథుర్ చెప్పారు.

సమాజంలో అణగారిన వర్గానికి చెందినవారు వివిధ రకాల వ్యాపారాలను చేపట్టడానికి వీలుగా 40 మందికి 27 వేల రూపాయల సహాయం అందజేసినదని కూడా ఆయన వెల్లడించారు.

"ఉషా మెషిన్" సంస్థకు చెందిన శ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ తమ సంస్థ తయారుచేసిన వస్త్రాలను చౌక రేట్లకు అందజేయగలమని హామీనిచ్చారు.

నల్గొండ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ భరత్‌చంద్ర మాట్లాడుతూ రెండు నెలల కాలంలో 'ఫ్లోర్‌మిల్' నిర్మించామని, అది 1500 రూపాయల లాభాన్ని ఆర్జించిందని, ఆ మొత్తాన్ని పోలీసుల సంక్షేమానికి వినియోగించగలమని వెల్లడించారు.

అంతకుముందు శ్రీ పున్నయ్య పోలీసుల కుటుంబాలకు ఒకటైలరింగ్ కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీమతి చెల్వరాణి పున్నయ్య కుట్టుమిషనులను పంపిణీ చేశారు.

నల్గొండ అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ దేవేంద్రరావు వందన సమర్పణ చేశారు.

ఇండియాలో అభివృద్ధి నిరోధక శక్తుల కుట్రలను పరాజయం

మాస్కో, ఆగస్టు 17— దేశంలోని, విదేశాలలోని ప్రగతి నిరోధక శక్తులవల్ల ఏర్పడిన ప్రమాదాన్ని ఇండియా త్రిప్పికొడుతున్న తీరువల్ల సోవియెట్ రష్యా మొన్న తన సంతృప్తిని వ్యక్తంచేసింది.

సోవియెట్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు భారతదేశంలోని సంఘటనలను ప్రస్తావించి ప్రభుత్వం గైకొంటున్న చర్యల పట్ల హర్షాన్ని ప్రకటించారు. బహిరంగంగా సోవియట్ ప్రభుత్వ ప్రతినిధి ఇండియాలోని సంఘటనలను ప్రస్తావించడం ఇదే మొదటిసారి.

గుంతకల్లులో సైకిల్, రిక్షా టైర్ల ఫ్యాక్టరీ

—మంత్రి శ్రీ బసిరెడ్డిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అనంతపురం, ఆగస్టు 17— గుంతకల్లులో శ్రీ జి. అంజయ్య, శ్రీ కె. మధుమూర్తి నెలకొల్పిన శ్రీరామవేంద్రరబ్బరు పరిశ్రమ రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

సభకు హైదరాబాద్ నుంచి వచ్చిన కెనరా బ్యాంకి డివిజనల్ మేనేజరు శ్రీ ఎన్. డి. ప్రభు అధ్యక్షత వహించారు.

జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ వై. పుల్లారెడ్డి సభలో పాల్గొన్నారు.

శ్రీ జి. అంజయ్య స్వాగతం పలుకుతూ తమ పరిశ్రమలో ప్రస్తుతం సైకిల్ రిక్షా టైర్లను తయారు చేయడం జరుగుతుందన్నారు.

పరిశ్రమకు రు. 4.77 లక్షలు ఖర్చయినదని, హైదరాబాద్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ రు. 2.98 లక్షల అప్పును మంజూరు చేసిందని, కెనరా బ్యాంకి రు. 3.50 లక్షలను మంజూరు చేసినదని ఆయన తెలిపారు.

ఉరవకొండ సమితి అధ్యక్షులు శ్రీ డి. పుల్లయ్య గుంతకల్లు పరిశ్రమలకేంద్రంగా అభివృద్ధికి అనువైన పట్టణమన్నారు. ఈ రబ్బరు పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక కోటా ఇవ్వవలెనని ఆయన సూచించారు.

మాజీ శాసన సభ్యులు శ్రీ ఆర్. రామచంద్రగారు పదివేల ఒకటవ రిక్షాటైరును విడుదల చేసి రిక్షా కో-ఆపరేటివు సొసైటికి ఇచ్చారు.

శాసనసభ్యులు శ్రీ బుక్కట్ల బసప్ప ఈ ప్రాంతంలో కొన్ని పరిశ్రమలను కర్నూలులో ఆరోనిలో నెలకొల్పారని, అనువుగావున్న గుంతకల్లు ప్రాంతాలలో పరిశ్రమలను అభివృద్ధి చేసికొనవలెనని కోరారు.

శాసన సభ్యులు శ్రీ డి. వెంకటరెడ్డి గుంతకల్లులో తగు మంచినీటి వసతిలేదని విమర్శించారు.

శ్రీ గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ పరిశ్రమలను పెట్టడంతోనే సరిపోదని, తయారయిన సరకుకు తగిన మార్కెట్టు లభ్యంకావడం లేదని ప్రభుత్వం సహాయం చెప్పుకోతగినట్టుగా లేదన్నారు. విమర్శించారు.

రబ్బరు పరిశ్రమను ఏర్పరచడంలో సహాయపడిన శ్రీ గోపాలకృష్ణను, శ్రీ మాథ్యును యజమానుల తరఫున శ్రీప్రభు సన్మానించారు.

మంత్రి శ్రీ బసిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఇతర రాష్ట్రంలో లేనన్ని వనరులు వున్నా పారిశ్రామికంగా వెనుకబడినదన్నారు.

రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందినప్పుడే సంపద చేకూరగలదని ఆయన చెబుతూ, గుంతకల్లు ప్రాంతం సబ్సిడీ ప్రాంతంలో వున్నదని, కోటి రూపాయల పెట్టుబడికి 15 లక్షలు సబ్సిడీ పొందగలరని, ఇంకా అనేక మినహాయింపులు పొందగలరని పేర్కొన్నారు.

పారిశ్రామికవాడలను తిరుపతి, హిందూపురం, కాళహస్తి, మదనపల్లి, కదిరి మొదలయినచోట్ల విస్తరించడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.

'చరిత్రాత్మకమైన' సంఘటన

మౌలానా భషానీ వ్యాఖ్య

కలకత్తా, ఆగస్టు 16—బంగ్లాదేశ్‌లో ప్రభుత్వం మార్పు చరిత్రాత్మక సంఘటనగా వృద్ధ నాయకుడు మౌలానా భషానీ వర్ణించినట్టు బంగ్లాదేశ్ రేడియో ప్రకటించింది.

నూతన అధ్యక్షుడు ముస్తాక్ అహమద్‌ను "సాహసోపేతమైన" చర్యగైకొన్నందుకు అభినందిస్తూ "అవినీతి ఆశ్రిత పక్షపాతం" లేని బంగ్లాదేశ్‌ను నిర్మించవలసిందిగా కోరుతూ మౌలానా భషానీ ఒక టెలిగ్రాం పంపించారు.

రాష్ట్ర వ్యవసాయోత్పత్తుల ధరల కమిషనరు నియామకానికై సిఫారసు

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి")

హైదరాబాద్, 17 — వ్యవసాయోత్పత్తులకు అయ్యే ఖర్చులను పరిశీలించడానికి వాటి పరిధి ధరలను నిర్ణయించడంలో కేంద్ర వ్యవసాయోత్పత్తుల కమిషన్‌కు సహాయపడడానికి రాష్ట్ర వ్యవసాయోత్పత్తుల కమిషన్‌ను నియమించవలసిందిగా ప్రభుత్వానికి ప్రదేశ్ ఆర్థిక మండలి సిఫారసు జేసింది.

శ్రీ వి.వి.రాజు అధ్యక్షతన ఈమండలి సమావేశం మొన్న జరిగింది. బ్యాంకులు చేయవలసిన కొత్త పనులను పరిశీలించి, భారత ప్రభుత్వానికి తగు సిఫారసులు చేయడానికి ఉపయోగపడే చర్యలు తీసుకోవలసిందిగాను, ప్రత్తి, వేరుసెనగ వంటి వాటిని కర్షకులు నిలవ చేయడానికి గిడ్డంగులను ఏర్పాటు చేయడం ద్వారా, వ్యాపారస్థులకు కాక కర్షకులకే నేరుగా అప్పులు ఇవ్వవలసిందిగా కూడా ఈ మండలి ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

మద్రాసులో టెలివిజన్ కేంద్రం ప్రారంభం

మద్రాస్, ఆగస్టు 17— ఇక్కడి టెలివిజన్ కేంద్రానికి రాష్ట్ర గవర్నరు శ్రీ కె. కె. షా మొన్న ప్రారంభోత్సవం చేయడంతో మద్రాస్ టెలివిజన్ యుగంలో ప్రవేశించింది.

దేశంలో ఏట్టాలు తప్పిన ప్రజాస్వామ్యాన్ని మళ్ళ పట్టాలమీదికి ఎక్కించేయత్నాలు దేశంలో జరుగుతున్న సమయంలో శక్తివంతమయిన జనాభా ప్రచారానికి ఉపయోగపడే సాధనం లభిస్తున్నది. ఇది అపూర్వమైన సందర్భం అని శ్రీ షా అభివర్ణించారు.

కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా ప్రసంగిస్తూ, కలకత్తాలో ఒకటి, మద్రాసులో మరొకటి మొత్తం రెండు టెలివిజన్ కేంద్రాల ప్రారంభోత్సవం జరిగిన కారణాన టెలివిజన్ అభివృద్ధి చరిత్రలో ఆగస్టు నెల ఒక మైలురాయి అయిందన్నారు.

టెలివిజన్ కార్యక్రమాలను ప్రసారం చేసే కేంద్రాలలో మద్రాస్ కేంద్రం దేశంలో అయిదవది. ఈ కేంద్రం కార్యక్రమాలు ప్రారంభంలో 19 కిలోమీటర్ల వరకు ప్రసారం అవుతాయి. పని పూర్తిగా చేయనారంభించినప్పుడు ఈ కేంద్రం కార్యక్రమాలు 80 కిలోమీటర్ల వరకు ప్రసారం అవుతాయి.

పోర్చుగల్‌లో రాజకీయ వర్గాల మధ్య కాల్పులు

అల్కోదాకా (పోర్చుగల్) ఆగస్టు 17— నిన్న రాత్రి ఒక వ్యాయామశాలలో కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు వ్యతిరేక వర్గాల మధ్య కాల్పులు జరిగినాయి.

ఈ గందరగోళంలో కమ్యూనిస్టుపార్టీ నాయకుడు అల్‌వారో కున్‌హాల్‌తో సహా సుమారు 1500 మంది అతివాదులు అ వ్యాయామశాలలో చిక్కుకొనిపోయారు.

కమ్యూనిస్టు వ్యతిరేక ప్రదర్శకులను వ్యాయామశాలలోనుంచి బయటకు రానీయకుండా సైనికదళాలు గాలిలోకి కాల్పులు జరిపిన అనంతరం కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, మరొ యి ముగ్గురు అనుయాయులు తప్పించుకొనిపోయారు.

వందలాది మంది ఆగ్రహోదగ్రులైన కమ్యూనిస్టు వ్యతిరేక ప్రదర్శకులు స్టేడియమ్‌పై దాడి జరిపినపుడు కమ్యూనిస్టు పార్టీ వృద్ధ నాయకుడు అకస్మిక అస్వస్థతకు గురైనారు.

పీకింగ్ వర్గాల హర్షం?

(1వ పేజీ తరువాయి)

మైన బంగ్లాదేశ్ ఇస్లామిక్ ప్రభుత్వం ఈ పరస్పర సంబంధాలను మరింత సన్నిహితం చేసుకొనగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

పాక్ పత్రికల వ్యాఖ్యలు

ఇస్లామాబాద్, ఆగస్టు 17— బంగ్లాదేశ్ పరిణామంపై పాకిస్తాన్‌నుంచి వెలువడే రెండు ఇంగ్లీషు పత్రికలు కొన్ని వ్యాఖ్యలు చేసినాయి.

శుక్రవారంనాడు జరిగిన రక్తపాతం నుంచి 'ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ బంగ్లాదేశ్' అవతరించడాన్ని 'డాన్' "సన్" పత్రికలు సమర్థించాయి.

తన విషాదకరమైన మరణానికి ముజిబూర్ రహమాన్ ప్రజాస్వామ్య విరుద్ధ విధానాలను అవలంబించడమే కారణమని కూడా ఆరోపించాయి.

కువైట్ మంత్రి పైబరి

కువైట్, ఆగస్టు 15— సైనిక తిరుగుబాటులో ముజిబుర్ రహమాన్ హత్యగావించడం పట్ల కువైట్ విదేశాంగ మంత్రి షేక్ సభా అలీఅహ్మద్ జాబిర్ విచారం వ్యక్తంచేశారు.

"ఈ సైనికతిరుగుబాటుకు దారితీసిన కారణాలు ఏమైనా వుండవచ్చునుగాని హత్యచేయడం క్షమార్హం కాదు" అని అన్నారు.

బంగ్లాదేశ్‌లో కొత్తప్రభుత్వాన్ని కువైట్ గుర్తించనున్నదీ లేనిదీ చెప్పడానికి ఆయన నిరాకరించారు.

నేడే ఐ.ఎన్.టి.యు.సి. సంఘాల సదస్సు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17— ఆంధ్రప్రదేశ్‌లోని ఐ.ఎన్.టి.యు.సి. సంఘాల సదస్సు రేపు సాయంత్రం 5 గంటలకు గాంధీ భవన్‌లోని ప్రకాశం హాలులో జరుగుతుంది.

ప్రధాన మంత్రి ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమానికి పద్ధతు, ఆ కార్యక్రమం త్వరితగతిని అమలు పద్ధతులు ఆ సదస్సులో పరిశీలిస్తారు.

సదస్సుకు ఐ. ఎన్. టి. యు. సి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ ఎం. నవాజ్ ఖాన్ అధ్యక్షత వహిస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీయుతులు వీరమాచనేని వెంకటనారాయణ, జి. వెంకటస్వామి, టి. అంజయ్య, కె. వి. కేశవులు, ఎల్. లక్ష్మణదాసు సదస్సులో ప్రసంగిస్తారు.

హైదరాబాద్, ఆగస్టు 17— జంటనగరాల పరిశుభ్రత వ్యవస్థ నిర్లక్ష్యం కాలంకంటె ఎక్కువసేపు పని చేయడానికి నగర శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నిశ్చయించారు.

స్వాతంత్ర్య దినోత్సవాలసందర్భంగా మొన్న నగర మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో జరిగిన సభలో వారీ నిర్ణయం తీసుకొన్నారు.

గుంటూరుజిలా గ్రామంలో లక్షా 62 వేల ఆస్తి దగ్ధం

హైదరాబాద్, ఆగస్టు 17— గుంటూరు జిల్లా సౌపాడు గ్రామానికి చెందిన శవనం చిన కోటిరత్న రెడ్డి పశువుల కొట్టానికి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని పంటలు చుట్టు ప్రక్కలకు వ్యాపించి మొత్తం లక్షా 62 వేల రూపాయలు విలువచేసే ఆస్తి ధ్వంసమైనట్టు నేడు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి సమాచారం అందింది.

గత బుధవారం జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో చుట్టుప్రక్కల గల 12 పూరిళ్ళు 20 పశువుల కొట్టాలు, 61 "పాం ఎదువులు, 120 గడ్డివాములు, 22 పెద్ద కుప్పలు, 150 బండ్లతో పాటు 1250 రూపాయల నగదు కోల్పోయినట్టు తెలుస్తున్నది.

అదే రోజు మంటలను ఆర్పివేసిన గుంటూరు అగ్నిమాపకదళం అందవలసిన ప్రకారం రెండు లక్షల రూపాయలు విలువ చేసే ఆస్తి ఈ ప్రమాదంలో చిక్కుకున్నప్పటికీ, కేవలం 30 వేల రూపాయలు విలువచేసే ఆస్తి నష్టమైనట్టు లెక్కిస్తున్నారు. ఆ ఆస్తి అగ్ని ప్రమాదం నుంచి కాపాడినట్టు తెలుస్తున్నది.

ఎరువుల ఫ్యాక్టరీ

(1వ పేజీ తరువాయి)

గోదావరి జలాలను మరలించకపోతే ఫ్యాక్టరీ అవసరాలకు నీరు సమస్య అవుతుందని. ఏదీ ఎమైనా గోదావరి జలాలను ఉక్కుఫ్యాక్టరీకి మరలించే పథకాలను అమలుపరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వున్నదని రాష్ట్ర పరిశ్రమల మంత్రి చెప్పారు.

ఫ్యాక్టరీ నిర్మాణం వలితంగా నిలువ నీడ కోల్పోయేవారి పునరావాసానికి కేంద్ర ప్రభుత్వం 49 కోట్ల 50 లక్షలు మంజూరు చేసింది.

సాంద్ర పారిశ్రామికీకరణ కార్యక్రమం గురించి ప్రస్తావిస్తూ, ఇంతవరకు ఈ కార్యక్రమాన్ని 11 జిల్లాలలో అమలు పరచినట్టు, ఇంకా రెండు జిల్లాలలో అమలుపరచవలసివున్నదని రాష్ట్ర పరిశ్రమల మంత్రి చెప్పారు.

భూసంస్కరణలపై ఢిల్లీలో కాంగ్రెస్ ముఖ్యమంత్రుల సదస్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 16— భూసంస్కరణలపై వచ్చే సోమవారంనుంచి రెండు రోజులపాటు ఇక్కడ జరుగనున్న సదస్సుకు హాజరు కావలసిందిగా కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, భూసంస్కరణల వ్యవహారాలు చూసే మంత్రులకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఆహ్వానాలు పంపారు.

ఈ సదస్సుకు ప్రధాని శ్రీమతిఇందిరా గాంధీ ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీయుతులు జగ్‌జీవన్‌రాం, సి. సుబ్రహ్మణ్యం ఉమాశంకర్ దీక్షిత్, హెచ్. ఆర్. గోఖలేలతో సహా కేంద్ర మంత్రులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించారు.

భూసంస్కరణల అమలుసందర్భంలో ఎదురౌతున్న సమస్యలను సదస్సులో పరిశీలించే నిమిత్తం ఎ. ఐ. సి. సి. ఒక సభ్యుడి రూపొందిస్తున్నది.

భూపరిమితి చట్టంలోని కొన్ని అంశాలపై హైకోర్టులు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుల కారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న సాధారణ ఇబ్బందిని తొలగించుకోవడానికి కొన్నిమార్గాలను ఈ సదస్సు రూపొందించగలదని ఆశిస్తున్నారు.

తమ ఆధీనంలో గల భూముల వివరాలను ప్రభుత్వాలకు తెలిపిన కాంగ్రెసు వాదులు జాబితాను కూడ ఎ. ఐ. సి. సి. తయారు చేస్తున్నది.

తమ ఆధీనంలో వున్న భూముల వివరాలను ప్రకటించవలసిందిగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎం. పి. లు, లెజిస్లేటర్లు ఎ. ఐ. సి. సి, పి. సి. సి. సభ్యులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

నిజామాబాద్‌జిల్లాలో అదనపు శిస్తుల వసూళ్ల నిలుపుదల

రాష్ట్ర హైకోర్టు ఆదేశం

నిజామాబాద్, ఆగస్టు 17— ఆర్మూర్, బోధన్, బన్సువాడ, కామారెడ్డి, నిజామాబాద్, జాలూకాలకు చెందిన శ్రీ కామినేని వెంకటప్పయ్య, మొదలగు అయిదుగురు రైతులు హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను న్యాయమూర్తి శ్రీ ముకేదార్ ఇటీవల స్వీకరిస్తూ వారినుంచి శిస్తు వసూళ్ళను తిరిగి కోర్టు ఉత్తరువు ఇచ్చే వరకు నిలుపుచేయవలెనని ప్రభుత్వాన్ని ఆదేశించారు.

1952 స్పెషల్ అసెస్‌మెంట్ చట్టాన్ని తెలంగాణాలో రీ-సెటిల్‌మెంట్ కాని ప్రాంతానికి మాత్రమే వర్తింపచేయవలసి వుండగా నిజామాబాద్ జిల్లా కామారెడ్డి, ఆర్మూరు, నిజామాబాదు, బోధన్, బన్సువాడ జాలూకాలలో రీ-సెటిల్మెంట్ జరిగి వున్నప్పటికి చట్టాన్ని అక్రమంగా అమలు జరుపుతున్నారని. 1967 భూమి శిస్తు పెంపుదల చట్టాన్ని అనుసరించి శిస్తు నిర్ణయం చేయడంలో ఈ స్పెషల్ అసెస్‌మెంట్‌ను కూడా చట్టవిరుద్ధంగా కలిపారని. 1967 చట్టాన్ని అనుసరించి చేసిన భూమి శిస్తునే 1975 డబుల్ వెట్ అసెస్‌మెంట్‌కు ఆధారం చేశారని. అందుచేత 1967 భూమి శిస్తు పెంపుదల చట్టాన్ని అనుసరించి వసూలుచేసే డబుల్ అసెస్‌మెంటు కూడా చట్ట విరుద్ధమే అని రైతులు వాదన. కౌంటర్ దాఖలు చేయవలసినదిగా కూడా న్యాయమూర్తి ప్రభుత్వాన్ని ఆదేశించారు.

పిటిషనర్ల తరఫున శ్రీ పి.ఎ. చౌదరి హాజరయారు.

సోవియట్‌చే అమెరికా గూఢచారి ఉపగ్రహం పేల్చివేత

టోక్యో, ఆగస్టు 18— అంతరిక్షంలో వున్న అమెరికా గూఢచారి ఉపగ్రహాన్ని సోవియెట్ యూనియన్ ఉపగ్రహ విధ్వంసక ఉపగ్రహంతో ధ్వంసం చేసినట్టు పశ్చిమజర్మనీ ప్రతిపక్ష పార్టీ క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీకి చెందిన విదేశీ వ్యవహారాల ప్రతినిధి ఒకరు నేడు ప్రకటించారు.

సోవియెట్ తుర్యవల్ల వారి సైనిక శక్తి గురించి తెలుసుకోవడం అమెరికాకు కష్టమౌతున్నదని ఆయన అన్నారు.

ఉపగ్రహ విధ్వంసక ఉపగ్రహాలను సోవియెట్ యూనియన్ మూడేళ్ళక్రితం రూపొందించినట్టు ఆయన చెప్పారు.

టుంబా విక్రమ్ సారాభాయ్ రోదసి కేంద్రాన్ని ఏకీకృత నిబంధనల కింద రక్షిత ప్రాంతంగా ప్రకటించినట్టు తిరువేంద్రం వార్త.

సకాలంలో పని పూర్తయితే జాతి లక్ష్యం నెరవేరినట్టే

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డులు

న్యూఢిల్లీ, ఆగస్టు 17— 28వ స్వాతంత్ర్యోత్సవాల సందర్భంలో సైన్యంలోని 81 మంది జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్లకు ఆనరరీ కమిషన్స్ ఆఫ్ లెఫ్టినెంట్ హోదా, 402 మంది జూనియర్ ఆనరరీ కమిషన్స్ ఆఫ్ లెఫ్టినెంట్ అవార్డులు లభించాయి.

అపూర్వంగా, ధైర్యంగా విధి నిర్వహించిన వారికి ప్రధాన సైన్యాధిపతి ఇచ్చే ప్రశంసా కార్డులు 11 మంది సైనికాధికారులకు లభించాయి.

వైమానిక దళంలో ఏడుగురు గౌరవ ఫ్లయింగ్ ఆఫీసర్లకు ఆనరరీ ఫ్లయింగ్ లెఫ్టినెంట్ హోదా లభించింది. 11 మంది మాస్టర్ వారంట్ ఆఫీసర్లకు, ఒక వారంట్ ఆఫీసరుకు ఫ్లయింగ్ ఆఫీసరు హోదా లభించింది. పదవీవిరమణ చేసిన మాస్టర్ వారంట్ ఆఫీసర్ ఒకరికి, పదవీ విరమణ చేసిన అధికారుల జాబితాలో గౌరవ ఫ్లయింగ్ ఆఫీసర్ హోదా లభించింది.

వైమానిక దళాధిపతి ఓ.పి. మెహ్రా 64 మంది ఆఫీసర్లకు, వైమానికులకు, పౌర అధికారులకు—విశిష్ట సేవచేసినందుకు, విధి నిర్వహణపట్ల చూపిన దక్షతకు కమిషన్లు ఇచ్చారు.

ఉద్యోగాలలో వున్న తొమ్మిదిమంది చీఫ్ పెట్టి ఆఫీసర్లకు గౌరవ సబ్ లెఫ్టినెంట్ల హోదాలు లభించాయి.

హైదరాబాద్ (నిబిత) డి.ఎస్.పి. శ్రీ పోతుగు వెంకటరామారావుకు పతకం లభించింది.

హైదరాబాద్ పోలీస్ కమ్యూనికేషన్స్ డైరెక్టరు శ్రీ మూలిపాక అప్పారావుకు పతకంలభించింది. కర్నూలుజిల్లా ఎస్.పి. శ్రీ వి. శ్రీనివాసరావుకు పతకం లభించింది.

హైదరాబాద్ నేర పరిశోధక విభాగం, వేలిముద్రల నిపుణుల కేంద్రం డైరెక్టరు శ్రీ సి. బాబురావు జైపాల్‌కు పతకం లభించింది.

గుంటకల్ పౌరసరఫరాల శాఖ నిఘా విభాగం డి. ఎస్. పి. శ్రీ పి. చలపతిరావుకు పతకం లభించింది. హైదరాబాద్ నేర పరిశోధన శాఖ పోలీస్ ఇన్‌స్పెక్టరు శ్రీ మాలిక్ అల్లాక్ హుస్సేన్ ఖాన్‌కు పతకం లభించింది. పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ కె. సూర్యనారాయణరెడ్డి, పోలీసు హెడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వెంకటేశ్వరరావులకు పతకాలు లభించాయి.

దక్షిణ మధ్య రైల్వే రక్షణ శాఖ—సికింద్రాబాద్ - అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసరు శ్రీ పిల్లా ఆనందబేగంకు పతకం లభించింది.

ఆరుగురు సంస్కృత పండితులకు గౌరవ పత్రాలు

ఆరుగురు సంస్కృత పండితులకు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ గౌరవ ధృవపత్రాలను బహూకరించారు. ఒక ఆరబిక్ పండితునికి, ఒక పర్షియన్ పండితునికి కూడా ఈ ధృవపత్రాలు లభించాయి. హోమియోగ్రంథులకు, పౌర అధికారులకు, అగ్నిమాపకదళం అధికారులకు ప్రశంసా పత్రకాలను రాష్ట్రపతి బహూకరించారు.

నేషనల్ రిసెర్చి డెవలప్‌మెంటు కార్పొరేషన్ అవార్డులు

న్యూఢిల్లీ, ఆగస్టు 17— ప్రశంసనీయమైన కొత్త పరికరాలను కనిపెట్టినందుకు స్వాతంత్ర్యోత్సవాల సందర్భంలో నేషనల్ రిసెర్చి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొన్ని అవార్డులను ప్రకటించింది.

దిగుమతి చేసుకోవలసిన పరికరాలు, యంత్రాలకు బదులు దేశంలో పరికరాలు యంత్రాలు తయారుచేసిన 11 సంస్థలకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో అవార్డులు లభించాయి.

రాష్ట్రపతి పోలీస్ పతకం పొందిన శ్రీ ఎస్. ఆనందరామ్

హైదరాబాద్, ఆగస్టు 17— శ్రీ ఎస్. ఆనందరామ్ ఐ.పి.ఎస్. పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో 1950 లో అసిస్టెంట్ పోలీస్ సూపరింటెండెంటుగా నియమితులై, భోనగిరి, గద్వాల్, నంగారెడ్డి సబ్ డివిజన్‌లలో పనిచేశారు. 1956 లో పోలీస్ సూపరింటెండెంటుగా ప్రమోట్ అయి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల జిల్లాలలోను ఆయన పనిచేశారు.

నేరపరిశోధన శాఖ పోలీస్ సూపరింటెండెంటుగా ఆయన రెండుసార్లు పని చేసినప్పుడు క్లిష్టమైన, సంభ్రమం కలిగించే అభియోగాలు దర్యాప్తులో పెక్కు ఆధునిక నేర పరిశోధన పద్ధతులను అనుసరించారు.

ప్రశంసనీయమైన సేవలు చేసినందుకు 1968 లో ఆయనకు ఇండియన్ పోలీస్ మెడల్ లభించింది. 1968 లో పోలీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ప్రమోట్ అయి కర్నూలు రేంజిలో పనిచేశారు. ఆ తర్వాత 1971 లో ప్రభుత్వ రంగంలోని సంస్థ అయిన రిపబ్లిక్ టోర్ట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరుగా ఆయన నియుక్తులయ్యారు.

ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేసిన నాలుగు సంవత్సరాలలో నష్టం వచ్చే సంస్థగా అంత వరకు పని చేస్తున్న ఆ సంస్థను లాభాలు సంపాదించే సంస్థగా ఆయన మార్చివేశారు. ప్రశంసనీయమయిన సంస్థగా అటిదేశంలో కీర్తి సంపాదించింది.

1975 నుంచి హైదరాబాదులోని అవినీతి నిరోధక బ్యూరో డైరెక్టరుగా ఆయన పని చేస్తున్నారు.

విశిష్టమయిన సేవ చేసినందుకు ఇప్పుడు ఆయనకు స్వాతంత్ర్య దినోత్సవం నాడు రాష్ట్రపతి పోలీసు పతకం లభించింది.

స్టాంపుడ్యూటి నవరణ చట్టం అమలు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17— ఇండియన్ స్టాంప్ 1971వ సంవత్సరం (చట్టం 1971 ఆగస్టు 22 వ తేదీ) చట్టం మొన్నటినుంచి అమలులోకి వచ్చినట్టు ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో వెలువడిన ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ఈ చట్టం ప్రకారంవిక్రయ లావాదేవీలకు స్టాంపు డ్యూటీఅవి. అంటనాను బట్టి, లేదా మార్కెట్టు విలువనుబట్టి వుంటుంది. అయితే ఈ రెండింటిలో ఏ విలువ ఎక్కువ వుంటే ఆ విలువ మేరకు స్టాంపు డ్యూటి వుంటుంది.

బదిలీలు, బహుమానాలు, ఏర్పాటు, సైనల్‌కు సంబంధించిన లావాదేవీలపై స్టాంపు డ్యూటి కూడా మార్కెట్ లో అనికివున్న విలువనుబట్టి వుంటుంది.

వ్యవసాయ భూములు, నివేశనస్థలాలు, నివాసగృహాల "ఫ్లింట్ ఏరియా" మార్కెట్ ధరలకు సంబంధించిన వివరాలు రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ ఆఫీసర్లకు అందజేశారు.

తమ ఆస్తుల విలువను పత్రాలలో వ్రాసుకొనడానికి ముందు కావాలనుకుంటే అధికారులను అడిగి రేటు తెలుసుకొనవచ్చు.

ప్రముఖ స్వాతంత్ర్య యోధురాలు మియోబాయ్ కాలధర్మం

న్యూఢిల్లీ, ఆగస్టు 16— ప్రముఖ స్వాతంత్ర్యయోధురాలు మియోబాయ్ మొన్న ఇక్కడ మరణించారు. శ్రీమతి మియోబాయ్ చిన్న వయస్సుననే భర్తృహీన అయినారు. స్వరాజ్యోద్యమంలో ఆమె 13 సార్లు జైలు శిక్షనుభవించారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఆమె యింటికి వెళ్ళి ఆమెకు జోహారు అర్పించి, కుటుంబ సభ్యులకు తమసంతాపం తెలియజేశారు.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ రాధా రమణ్: పార్లమెంట్ సభ్యులు, పెక్కుమంది స్వాతంత్ర్య యోధులు ఆమె యింటికి వెళ్ళి తుది దర్శనం చేసుకున్నారు.

ప్రధాన మంత్రి సంతాప సందేశం

ప్రముఖ స్వాతంత్ర్యయోధురాలు శ్రీమతి మియోబాయ్ మృతికి సంతాపం ప్రకటిస్తూ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ఈ కింది సందేశం పంపించారు.

"మియోబాయ్ వృద్ధతరం స్వాతంత్ర్య యోధులలో ఒకరు. స్వరాజ్యం వచ్చిన తదనంతర యువ కార్యకర్తలకు ఉద్దీపన కలిగిస్తూ, సూచన లిస్తూ తరగని శక్తి సామర్థ్యాలతో సమధికోత్సాహంతో ఢిల్లీ ప్రజలకోసం ఆమె కృషిచేశారు. ఆమె ప్రియమూర్తి; హృదయ పూర్వకంగా పనిచేసే వ్యక్తి. ఆమె జీవితం అంతా దేశ సేవకు అంకితం అయింది."

నిత్యజీవితావసరాలను చౌకగా సరఫరా చేసే కొత్త పథకం

—సహకార సంఘాల రిజిస్ట్రార్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17— పంట కాలంలోనే నిత్యావసరవస్తువులను కొనుగోలు చేసి, వినియోగదారులకు చౌకగా అందించాలని రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్, రాష్ట్ర ట్రేడింగ్ కార్పొరేషన్, వినియోగదారుల సహకార సమాఖ్య, రాష్ట్ర మార్కెటింగ్ సమాఖ్యసంయుక్త కార్యక్రమం రూపొందించుకొన్నాయి.

వినియోగదారుల సమాఖ్య(స్టేట్ ఫెడరేషన్ ఆఫ్ కన్యూమర్స్ సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్స్) వర్సస్-ఇన్‌చార్జ్, శాసన మండలి సభ్యుడు శ్రీ ఎన్.వి. జనార్దనరావు గత సాయంత్రం యేర్పాటుచేసిన పత్రికాప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ టి. లక్ష్మారెడ్డి ఈ వివరం చెప్పారు.

రెండునే కోటి రూపాయలుచేసే పెసలు కొనుగోలు చేయడానికి యీ నాలుగు సంస్థలు యేర్పాటు చేస్తున్నాయని ఆయన తెలిపారు. క్రమేణ ధాన్యం, జనుములు, కందులు, తొన్నలు కొనుగోలు చేస్తామని ఆయన వివరించారు.

అత్యయిక పరిస్థితి దృష్ట్యా సహకార సంఘాల ఎన్నికలు వాయిదా పడినట్టు శ్రీ లక్ష్మారెడ్డి చెప్పారు. ప్రధాన మంత్రి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక పథకాన్ని సహకార సంస్థలు సమర్థవంతంగా అమలు పరచుటకు వీలుగా ఆయా సహకార సంఘాలలో యాజమాన్య సంఘాలలోని అధికారులను నియమించినట్టు ఆయన చెప్పారు.

వినియోగదారుల సమాఖ్య ఆధ్వర్యాన సూపర్ బజార్లు, 33 సెంట్రల్ స్టోర్సు ద్వారా 1974—75లో 386 లక్షల రూపాయల వ్యాపారం జరిపిన ఫలితంగా నాలుగున్నర లక్షల రూపాయల లాభం వచ్చిందని వర్సస్-ఇన్-చార్జి శ్రీ జనార్దనరావు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

సమాఖ్యద్వారా ఆహార పదార్థాలు, టెక్స్‌టైల్, వస్త్రాలు జప్తుచేసిన విదేశీ వస్తువులు, పనిపాటల పోషకాహారాలు, పనిస్వతి, సైకిల్ పైప్లు, ట్యూబులు, సింగరేణి వస్తువుల వ్యాపారం జరుగుతుంది.

దాదాపు కోటి రూపాయల విలువగల కంట్రోల్ వస్త్రాల అమ్మకానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. అంతేకాక నేరుగా మిల్లులనుంచి, మిల్లుల ధరకే వస్త్రాలు కొనుగోలుచేసి, అమ్మే ఏర్పాట్లు వున్నాయని ఆయన అన్నారు.

జప్తుచేసిన విదేశీ వస్తువుల అమ్మకానికి జాతీయ వినియోగదారులు సమాఖ్య వారు ప్రతినెలా 10 నుంచి 15 లక్షల రూపాయలుచేసే సరకులను అందజేస్తారని ఆయన వివరించారు.

కాయధాన్యాలను పప్పులుగా మార్చే పరిశ్రమ, సుగంధ ద్రవ్యాలను పిండి చేసే పరిశ్రమ, పాలిథిన్ సంచులు తయారుచేసే పరిశ్రమ, కాగితం గ్లేసరీ వస్తువుల ఉత్పత్తికి నాలుగు పరిశ్రమలను సమాఖ్య నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వంద్వారా కేంద్ర ప్రభుత్వం 3.37 లక్షల రూపాయల ఋణం మంజూరు చేసిందని శ్రీజనార్దనరావు తెలియజేశారు. వీటిలో మూడు పరిశ్రమలకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ నెల 17 వ తేదీన ప్రారంభోత్సవం చేయనున్నారు.

గ్రామీణ విద్యుదీకరణలో రాయలసీమకు అగ్రస్థానం

హైదరాబాద్, ఆగస్టు 17— మొత్తం 57 శాతం గ్రామాలలో విద్యుదీకరణ పూర్తి అయిన రాయలసీమ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోల్చినట్టయితే గ్రామీణ విద్యుదీకరణలో అగ్రస్థానం సంపాదించినట్టు, రాష్ట్రం జగటుకంటె ఎక్కువగా వున్నట్టు వల్లడైంది.

రాష్ట్ర గ్రామాలలో విద్యుదీకరణ 27 శాతం మాత్రం జరిగింది.

రాయలసీమలో మొత్తం 4048గ్రామాలు వుండగా 2288గ్రామాలకు విద్యుత్ సప్లయి ఇదివరకే జరిగిందని, వర్షాభావ ఆర్థిక సంవత్సరంలోగా మరొక 67 గ్రామాలకు విద్యుత్ లభించగలదని రాష్ట్ర విద్యుత్ బోర్డు చైర్మన్ ప్రకటించారు.

రాయలసీమ అభివృద్ధి బోర్డుకు కేటాయించిన నిధులు వ్యయం చేయకుండా మిగిలిపోలేదన్న ఆరోపణను ఆ ప్రతినిధి త్రోసిపుచ్చారు.

రాయలసీమ అభివృద్ధి బోర్డుకు 1970 నుంచి 75 వరకు దఫదఫాలుగా 7 కోట్ల 68 లక్షలు కేటాయించగా 6 కోట్ల 44 లక్షలు వెచ్చించడంజరిగిందని. మిగిలినమొత్తం వర్షాభావ ఆర్థిక సంవత్సరాంతంలోగా వ్యయంకాగలదని ఆ ప్రతినిధి వివరించారు.

ఆరు సూత్రాల పథకంకింద అభివృద్ధి బోర్డుకు కేటాయించిన నిధులలో 86 లక్షలు ఖర్చుచేయడం జరిగింది. అయితే, ఈ మొత్తం 1974—75 ఆర్థిక సంవత్సరాంతంలో విడుదలైంది.

రాయలసీమలో గ్రామాలకు విద్యుత్ సప్లయి చేసే నిమిత్తం గ్రామీణ విద్యుదీకరణ సంస్థ మూడు కోట్ల 77 లక్షల 64 వేల రూపాయలు వ్యయం కాగల 11పథకాలను ఆమోదించిందని, అందులో 208 గ్రామాలకు, 43 శివార్లకు అప్పుడే విద్యుత్ సప్లయి జరిగిందని, 2080 పంపు సెట్లకు కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని రాష్ట్ర విద్యుత్‌బోర్డు ప్రతినిధి పేర్కొన్నారు.

పాట్‌ఫారమ్ టిక్కెట్లు: దక్షిణమధ్య రైల్వే వివరణ

హైదరాబాద్, ఆగస్టు 17— రైళ్లలు జారీచేసిన ప్లాట్‌ఫారమ్ టిక్కెట్లు స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌పై ప్రవేశానికి మాత్రమే పనిచేయుతాయని, రైలు పెట్టెలలో ప్రవేశించడానికి పనికిరావని దక్షిణ మధ్య రైల్వే ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

జారీచేసిన వెనుకనుంచి రెండు గంటల వరకు మాత్రమే టిక్కెట్లు చెల్లుబాటు అవుతాయని, దైవ అయిన తరువాత లేదా ప్లాట్‌ఫారమ్ వదలి బయటకుపోయే ముందు డ్యూటీలో వున్న టిక్కెట్టు కలెక్టరుకు అందించాలి.

కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ టి. వి. థామస్ ఆగస్టు 16 వ తేదీన మాట్లాడుతూ, ప్రభుత్వ పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించే పద్ధతిని అమలుపరచడానికి ఒక నెలరోజులలోనే ఉత్తరువులు జారీచేయగలమని ప్రకటించినట్టు తిరువేంద్రం వార్త.

ఆస్తుల వివరాల వెల్లడి సమస్య

రాష్ట్ర ఆదాయం పన్ను శాఖ కమిషనర్ వివరణ

హైదరాబాద్, ఆగస్టు 17— ఆదాయం పన్ను శాఖ పౌర సంబంధాల అధికారి ఈ క్రింది పత్రికా ప్రకటన చేశారు:

అత్యయికపరిస్థితిలో ఆదాయపుపన్ను శాఖ ఎటిష్టముచేసిన దృష్ట్యా స్థలాలు, భూములు, భవనాలు, అభరణాలు, ఇతర ఆస్తుల కొనుగోలు, అమ్మకాలకు సంబంధించి, అటువంటి ఆస్తుల విలువలకు సంబంధించి వాస్తవ వివరాలు వెల్లడించడంవల్ల కలిగేపరిణామాల గురించి పలువురు ఇటీవల ఆందోళనపడుతున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఆదాయం పన్ను శాఖ కమిషనర్ ఈక్రింది వివరణలు తెలియజేశారు.

బహుమతి పన్ను, ఎస్టేట్ సుంకాల ఆదాయంపన్ను, సంపదపన్ను క్రింద ఇదివరకు సరిగా చూపించవలసిన ఆదాయము వగైరాలు సరిగా చూపించనివారు వట్టరీత్యా, వడ్డీ పెనాల్టీలకు బాధ్యులు.

అట్టి చూపించని ఆస్తులు, ఆదాయము వగైరా కలవారు ఇప్పుడు స్వచ్ఛందముగా చూపించిన ఎడల వట్టరీత్యా వేయవలసిన పెనాల్టీ, వడ్డీలవంటి వాటిని రద్దుచేయుటగాని, తగ్గించుటగాని చేయుదుము. అయితే అట్టి స్వచ్ఛంద ప్రకటన తక్షణమే చేయవలసి వుంటుంది.

స్వచ్ఛందంగా తమ ఆస్తుల వివరాలు తెలియజేసిన వారిపట్ల న్యాయంగాను, ఉదారంగాను వ్యవహరించడం జరుగుతుందని వారికి ఆదాయం పన్ను శాఖ కమిషనర్ హామీ ఇచ్చారు. అందువల్ల ఎటువంటి అనుమానాలు లేకుండా విశ్వాసంతో వారిని కలుసుకోవచ్చు.

ఏరోజున కలుసుకుంటేనే తెలుసుకునేందుకు, ఆఫీసు వేళలలో 44245 నెంబరు ఫోను, ఆఫీసు మూసివేసిన తరువాత 53604నెంబరు ఫోను ద్వారా కమిషనర్‌ను కలుసుకోవచ్చు.

ఇప్పటికీ శ్రీ పి.వి. గజపతిరాజు జాడ తెలియని స్థితి

చెన్నపురి, ఆగస్టు 17— ఒడిశా నగరం మాజీ రాజకుమార్ శ్రీ పి. వి. గజపతిరాజు జాడ ఇంతవరకు తెలియలేదు. ఆయన ఆగస్టు రెండవ తేదీనుంచి కనిపించడం లేదు.

శ్రీరాజు ఆగస్టు రెండవ తేదీన ఇక్కడికి సమీపాన వున్న తిరువన్నియూరు బీచ్ వద్ద సముద్రస్నానం చేయడానికి వెళ్ళారు.

అప్పటి నుంచి శ్రీ రాజు జాడ తెలియరావడంలేదని పోలీసులకు ఆయన భార్య పిర్యాదు చేశారు.

శ్రీ రాజు పార్లమెంటు సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు సోదరుడు.

సంతాన్ హాస్పిటల్

డా॥ కె. ఎస్. సైని

యం.ఎ.యం.యస్. (పంజాబ్)

శ్రీ. పురుషుల వంధత్వంలో నిపుణులు

దేశమంతటా మా సలహాలను పాటించిన వేలాది మంది దంపతులకు సంతానప్రాప్తి కలిగింది. శ్రీలను పరీక్షించుటలో లేడీడాక్టరు తంపాసైని ఎమ్.ఎ.ఎడ్.ఎస్. (పంజాబ్) మరియు నర్సులు వీరికి సహాయపడెదరు. మీ స్వంత నగరములో మిమ్ములను, మీయొక్క పట్టణంలోనే సంప్రతించుట ద్వారా ఈ అవకాశాన్ని వినియోగించుకొనగలరు.

కార్యక్రమము:

హైదరాబాద్‌లో

శ్రీ నివాస నిలయం, హర్నిగూడ, సికింద్రాబాద్, ఉప్పల్‌లోగ్, సర్వే ఆఫ్ ఇండియా లేదా ఎస్.బి.ఆర్.బి. కాలనీ వెళ్ళే మార్గములో బస్సురూట్లు: నెం. 18 సికింద్రాబాద్‌నుండి నెం. 92 కోఠి నుండి ఆర్.ఆర్. లాబ్స్.

20-8-75 నుండి 25-8-75 వరకు.
21-9-75 నుండి 26-9-75 వరకు

రాజమండ్రిలో

సంతాన్ హాస్పిటల్, ఇంటి నెం. 12-గాంధీపురం. నెం. 1. పోస్టాఫీసువద్ద, రాజమండ్రి-3.

29-8-75 నుండి 2-9-75 వరకు.
8-10-75 నుండి 13-10-75 వరకు

విజయవాడలో

శ్రీ రాజ రాజేశ్వరి నిలయం, పోస్టాఫీసు రోడ్, మేరీస్టెల్లా శ్రీల కళాశాల ఎదుట, విజయవాడ-3.

6-9-75 నుండి 10-9-75 వరకు.
30-9-75 నుండి 5-10-75 వరకు

ఢిల్లీలో

(హెడ్డాఫీసు)

20-B, ప్రజోట్‌మార్కెట్, కరోల్‌బాగ్, న్యూఢిల్లీ-5 ఫోన్: 565152.

10-8-75 నుండి 12-8-75 వరకు
12-9-75 నుండి 18-9-75 వరకు

విశాఖపట్నంలో

17-10-75 నుండి 24-10-75 వరకు
4-12-75 నుండి 11-12-75 వరకు

పని వేళలు: ఉ॥ గం. 10-00ల నుంచి సా॥ గం. 4-00ల వరకు

సంవత్సర మంతటా అన్ని కేంద్రాలకు పర్యటన చేస్తారు.

Pravin India

ప్రకటన

పాలకొల్లు పురపాలక సంఘము

పాలకొల్లు పురపాలక సంఘము వారి నోటిఫికేషను 1965 వ సం॥ము ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టములోని 83 వ సెక్షను ననుసరించి చేయబడిన ప్రకటన.

ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టములోని 81 వ సెక్షను క్రింద ప్రస్తుతము పాలకొల్లు పురపాలక సంఘము పరిధిలో అమలుపరచబడుచున్న యింటి పన్నులో భాగమైన సాధారణ పన్ను మరియు అర్థ సంవత్సరమునకు 1% దీపపు పన్ను మరియు తరలింపుపన్ను, ఇంటి పన్నులో దీపపు పన్నును అర్థ సంవత్సరమునకు 1% నుండి 2½% వరకు భారీ స్థలములందు దీపపు పన్నును 1/16% నుండి 3/16% వరకు పెంచుటకున్నూ, మరియు హెచ్చింపు పన్ను తేది 1—10—1975 వ తేదీ నుండి విధించుటకు పాలకొల్లు పురపాలక సంఘమువారు తేది 12—8—1975 తేదీ గల తీర్మానము నెం. 285 చదవబడినది. ప్రస్తుతము పన్ను పన్ను లేటు, ప్రతిపాదించబడుచున్న పన్ను రేటు యీ క్రింద చెప్పబడునందు చూపబడినవి.

మరియు పన్ను విధానము మార్చుటకును, హెచ్చింపుపరచుటకు ఆక్షేపణలు, అభ్యంతరములు, సలహాలు పన్ను చెల్లింపు యీ నోటిఫికేషను ప్రచురించిన తేదీ లగాయిటు 35 (నుప్పత్తి అయిదు) దినములలో ప్రాతమూలకముగా పురపాలక సంఘము వారికి గాని, లేదా మునిసిపల్ కమిషనరు వారికిగాని తాబాలుచేసుకొనవలెను. సరాసరిగా రాని ఆక్షేపణలు, అభ్యంతరములు, సలహాలు పరిశీలింపబడవని యిందు మూలముగా తెలియపరచబడుచున్నది.

I. హెచ్చింపులు (ఇంట్లపై పన్నులు)

పన్ను విధానము	ప్రస్తుతమున్న రేటు అర్థ సంవత్సరమునకు	ప్రతిపాదింపబడిన రేటు అర్థ సంవత్సరమునకు
1. సాధారణ పన్ను	4½%	5%
2. నీరు మరియు మురుగునీటి పారుదల పన్ను.	5 %	5 %
3. పారిశుధ్యపు పన్ను.	1 %	1 %
4. దీపపు పన్ను. (సాధారణ పన్నునుండి దీపపు పన్నును బదిలీ చేయబడినది)	1 %	2½%
	11½%	13½%

గమనిక: ఎ. మరియు బి లనిపన్నులపై 1920 వ సం॥ము ప్రాథమిక విద్యా చట్టములోని 34, 35 సెక్షనుల ననుసరించి ఆర్థికమైన సంవత్సరానికి అర్థ శాతము దీపపు పన్ను అర్థ సంవత్సరమునకు 1½% విద్యా పన్ను చెల్లించవలసి వుంటుంది.

సి. మరియు విద్యా పన్ను మినహాయించి మిగిలిన లనిపన్నులపై పూర్తి రూపాయి 1 కి మ. 0-04 పైసలు చొప్పున ప్రగతిశాలమైన పన్ను ఇవ్వబడినది వసూలుకాగలదు.

డి. 1958 సం॥ ఆంధ్రప్రదేశ్ పట్టణ అభివృద్ధి పన్ను చట్టములోని విధుంబేరు భవనములపై పరోక్ష పన్నులేకుండా రద్దుచేయబడినవి.

II భారీ స్థలములు:

పన్ను విధానము	ప్రస్తుతమున్న రేటు అర్థ సంవత్సరమునకు	ప్రతిపాదింపబడిన క్రొత్త రేటు అర్థ సంవత్సరమునకు	
1. సాధారణ పన్ను	4½%	4½%	లనిపన్నులు పై
2. నీరు మరియు మురుగునీటి పారుదల పన్ను	4½%	4½%	..
3. పారిశుధ్యపుపన్ను	1/16%	1/16%	..
4. దీపపు పన్ను	1/16%	3/16%	..

ఎ. భారీ స్థలముల పన్నులో, అర్థ పన్నుమీద అర్థ సంవత్సరమునకు 14½% చొప్పున యథాతథముగా విధించబడును. బి. గ్రామాలయిన పన్ను అర్థ పన్నుపై పూర్తి రూపాయికి 0 04 పైసలు చొప్పున యథాతథముగా విధించబడును.

(సం) డి. ఎల్. గోపాలకృష్ణయ్య,
తేది 19—8—75 కమిషనర్ మరియు చైర్మన్ ఆఫీసు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ప్రజాపనుల విభాగము, రహదార్లు భవనముల శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీయరు, రహదార్లు భవనముల శాఖ వారి కార్యాలయము కర్నూలు—2

చిట్ టెండరు నోటీసు

నెం. 6/75—76 తేది 4—8—75

ఈ దిగువ కనబరచిన పనులకు "లమ్సమ్" కంట్రాక్టు పద్ధతిన సూపరింటెండింగ్ ఇంజనీయరు రహదార్లు భవనముల శాఖ "ఎ" క్యాంపు కర్నూలు వారిచే నీలువేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ ప్రదానము శాఖలో, తదుపరిగుణపరచిన తరగతులలో నమోదు చేయించుకొనబడిన కాంట్రాక్టర్లు మరియు పేరుమోసిన సంస్థల నుండి, క్రింద 8 వ కాలములో కనబరచిన కంట్రాక్టర్ల నుండి 20—9—75 వ తారీఖున సాయంత్రము 3-00 గంటల వరకు (మాంసాదేశ కాయనము ప్రకారము) తీసుకొనబడును. అదేరోజున 3-30 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీయరు వారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేతగాని తెరవబడును.

క్రమ సంఖ్య	పనిపేరు	ప్రభుత్వ ధరావత్తు సొమ్ము (రూ॥ లలో)	టెండరు ఫారము వెల (రూ॥ లలో)	టెండరు నోటీసు నెంబరు	టెండరు నోటీసు తేదీ	టెండరు నోటీసు ప్రకారం పని పూర్తి చేయవలసిన కాలము	టెండరు నోటీసు ప్రకారం పని ప్రారంభించవలసిన తేదీ
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
1.	అనంతపురము జిల్లాలోని తాడిపత్రి గ్రామములో ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనము నిర్మించుట	2000/—	1000/—	ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు ఆర్ అండ్ బి డివిజను కర్నూలు	52—13	6 నెలలు	III తరగతిపరిధి మీద తక్కినవి
2.	కర్నూలు — బళ్ళారిరోడ్డు కి. మీ. 21/0 నుంచి 26/0 వరకుగల రోడ్డును అభివృద్ధి చేయుటకుగాను	2950/—	1950/—	ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు ఆర్ అండ్ బి కర్నూలు	52—13	12 నెలలు	—డిట్టో—

1. టెండరు షెడ్యూల్సు కొరకు పంపబడిన దరఖాస్తులను (6) వ కాలములో పేర్కొనబడిన ఆయా పనులకు సంబంధించిన పైకము టెండరు షెడ్యూల్సు కొరకు గాను (5) వ కాలములో కనబరచిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు వారి శాఖకు "882 ప్రణాళికము రిమిడెడ్ III ఆర్ అండ్ బి డివిజను" జమలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గ్రామములో జమకట్టి సదరు చలాను వారి దరఖాస్తులో తప్పక జతపరచవలయును. (5) వ కాలములో పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు పేరుమీద జమకట్టబడిన క్రాసు డిమాండు డ్రాఫ్టులు బాంకులు ఆర్థిక సంస్థలు వారి టెండరు షెడ్యూలు ఫారము లంగీకరించబడును. కాల్ డిపాజిట్లు రాని పక్షాలు ఇతరమైన డిపాజిట్లుగాని అంగీకరించబడవు ఏ ఎర్నెస్టులలోను ఒకసారి చెల్లించిన టెండరు షెడ్యూళ్ళపైకము వాపసు చేయబడదు.

2. పై సదుపరించిన రీతిగా దరఖాస్తులు టెండరు షెడ్యూల్సు కొరకుగాను 6—9—75 వ తారీఖున సా॥ 5—00 గంటల వరకు స్వీకరింపబడును. పై తరువాత వచ్చిన దరఖాస్తులు గమనింపబడవు.

3. అర్హతగల దరఖాస్తుదారులకు 12—9—75వతారీఖునుండి 16—9—75వ తారీఖు వరకు ఆఫీసు పనిచేయు కాలములో టెండరు షెడ్యూలు ఇవ్వబడును. టెండరు షెడ్యూలు పోస్టులో ఎట్టి పరిస్థితులలోనూ పంపబడవు.

4. (3)వ కాలములో కనబరచిన ప్రభుత్వ ధరావత్తు సొమ్ము "849 మీద తేదీ [illegible] రసీదు డిపాజిట్టు"కు అయా పనుల కెదురుగా (5)వ కాలములో పైన తదుపరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు పేరుమీద జమకట్టవలయును. క్రాసు డిమాండు డ్రాఫ్టులు కూడ అంగీకరింపబడును. చెక్కులుగాని మరి ఏ ఇతర డ్రాఫ్టులుగాని అంగీకరింపబడవు. బ్యాంకు గ్యారంటీద్వారా (4)వ కాలములో జమ పరచవలసిన సొమ్ము క్రాసు డిమాండు డ్రాఫ్టు ద్వారా ప్రభుత్వ ధరావతు కట్టిన రీతిగానే జమ పరచవచ్చును. లేదా బ్యాంకు గ్యారంటీద్వారా జమపరచవచ్చును.

5. అలస్యముగా కాని, ప్రభుత్వ ధరావతు లేకుండా సమర్పింపబడిన టెండర్లు అర్హతలేనివిగా ని

వంశధార, మరి రెండు ప్రాజెక్టుల నిర్మాణం మూడేళ్లలో పూర్తి

శ్రీకాకుళంలో స్వాతంత్ర్యోత్సవసభలో వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, ఆగస్టు 17—శ్రీకాకుళం జిల్లాలోని అన్ని మైనర్ ఇరిగేషన్ పనులను వినియోగంలోకి తీసుకొనివారమవుతుందని అయిదు కోట్ల రూపాయల మొత్తం అవసరమై వున్నదని, ఈ పనులను వినియోగంలోకి తీసుకొనివారమవడం వల్ల సుమారు ఏడు లక్షల ఎకరాలకు నీటి వసతి ఏర్పడుతుందని శ్రీకాకుళం కలెక్టరు శ్రీ టి. మునివెంకటప్ప మొన్న ఇక్కడ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా స్థానిక మునిసిపల్ హైస్కూలు క్రీడాస్థలంలో ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ తెలియచేశారు. జిల్లాలో వివిధ రంగాలలో కొనసాగిన అభివృద్ధి కార్యకలాపాలు, వాటిద్వారా సాధించిన ప్రగతి పరిశాల గురించి ఆయన సమీక్షిస్తూ చేపట్టిన పెరిగామ్, వట్టిగడ్డ, ప్రాజెక్టులు, వంశధార ప్రాజెక్టు నిర్మాణాన్ని మూడేళ్ళలో పూర్తి చేయడం జరగుతుందని అన్నారు.

కలెక్టర్ శ్రీ మునివెంకటప్ప అత్యవసర పరిస్థితి గురించి ప్రస్తావించి శ్రీకాకుళం జిల్లాలో శాంతి భద్రతలకు సంబంధించినంత వరకు ప్రశాంత వాతావరణం నెలకొని వున్నట్టు పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు తోడ్పడవలసిందని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాయలసీమ జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్. నారాయణస్వామి వరదశాలలో వున్న ఒక సరిలో ప్రాణాపాయ స్థితిలో వున్న ఒక డ్రైవరు ప్రాణాలను కాపాడడానికి తన ప్రాణాలను నైతం లెక్కచేయకుండా అతనిని ప్రమాదం నుంచి రక్షించినందుకు ఆయన విశ్వాస్త్రపవలకు గురించి ఆయన ఒక ప్రశంసాపత్రాన్ని బహూకరించారు. తహసీల్దార్ శ్రీ బి. ఎస్. ప్రకాశరావు వంశధార నదికి వరదలు వచ్చిన సమయంలో, పిల్లల ప్రాణాలను కాపాడినందుకు ఆయనకు 500 రూపాయల మేరకు జాతీయ పొదుపు సర్టిఫికెట్టు అందచేశారు.

రాజాం పంచాయతీ సమితి బొబ్బిలి కంస్థానం హైస్కూలుకు జాతీయ పొదుపు ఉద్యమానికి అధిక సంఖ్యలో సభ్యులను చేర్చినందుకు రోలింగ్ షీల్డులను అందచేశారు. జిల్లా పరిషత్తు తరఫున 3 లక్షల మొత్తాన్ని బొబ్బిలి శ్రీరామ సుగర్స్ తరఫున 50 వేల మొత్తాన్ని జాతీయ పొదుపు ఉద్యమానికి పదుపు పెట్టినందుకు జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ ఆర్. కేశవరావు జాతీయ పొదుపు సర్టిఫికెట్లు బహూకరించారు.

శ్రీకాకుళం కలెక్టర్ శ్రీ టి. మునివెంకటప్ప దంపతులు, విశాఖపట్నం అడవుల కన్సర్వేటర్ శ్రీ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీ డి. రామకృష్ణారావు ఎ. డి. ఎం. టి. శ్రీ ఎ.కృష్ణారావు, శ్రీకాకుళం రోటరీ క్లబ్ కానుకగా ఇచ్చిన పండ్లు, పోషక ఆహార పదార్థాలను పంచిపెట్టారు. తరువాత జిల్లా కలెక్టరు, బర్మా కాంది శరణుల కోసం నిర్మించిన 14 ఇళ్ళ కాలనీకి ప్రారంభోత్సవం చేశారు. తరువాత ఆయన 25 మంది ప్రభుత్వ జీప్ డ్రైవర్లకు ఇళ్ళ స్థలాల పట్టాలను బహూకరించారు.

కాకినాడ

కాకినాడ, ఆగస్టు 17—తూర్పు గోదావరి జిల్లాలో 1975-76 వ సంవత్సరంలో వర్ణాంతర వివాహాలు చేసుకొన్న దంపతులకు ప్రోత్సాహ బహుమతులు ఇవ్వడానికై రాష్ట్ర సాంఘిక సంక్షేమం శాఖ డైరెక్టర్ ఈ జిల్లాకు 20 వేల రూపాయల మొత్తాన్ని మంజూరు చేసినట్టు జిల్లా సాంఘిక సంక్షేమం శాఖాధికారి శ్రీ కె. రామకృష్ణ మొన్న ఇక్కడ తెలియచేశారు.

వర్ణాంతర వివాహాలు చేసుకున్న నవ దంపతులను ప్రోత్సహించడానికి విశేషం చిన ప్రోత్సాహ బహుమతుల పథకం కింద దంపతులకు వెయ్యి రూపాయలకు మించకుండా విడివిడిగా వస్తురూపంలో బహుమతులు ఇవ్వడం జరగుతుందని ఆయన చెప్పారు.

సింగరేణి కాలరీస్

కొత్తగూడెం, ఆగస్టు 17— స్థానిక వారుగా ఇదివరకన్నా మిన్నగా అత్యుత్సాహంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొన్నారు.

సింగరేణి కాలరీస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. ఎస్. రామన్ ఇక్కడి ప్రకాశం స్టేడియం గ్రౌండ్లలో జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించి, వివిధ విద్యాసంస్థలలోని విద్యార్థినీ, విద్యార్థులు భారత స్కౌట్సు, గైడ్లు విన్యాసం జరిపి సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ప్రధాని ఆర్థిక కార్యక్రమం అమలుకు తోడ్పడవలసిందని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీపతి బి. ఎస్. రామన్ (జిల్లా గైడ్స్ కమిషనర్) స్కౌట్సు, గైడ్సు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.

కొత్తగూడెం అసిస్టెంట్ కలెక్టర్ స్థానిక ఆర్.డి.ఓ. కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

నెల్లూరు

నెల్లూరు, ఆగస్టు 17— నెల్లూరు కలెక్టరు శ్రీ యు. కె. రే, 29 వ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా మొన్న ఇక్కడ పోలీసు పెరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసులు, సాయుధ పోలీసు దళాలు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.

తొలుత శ్రీ యు. కె. రే జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలద్వారా సాధించిన ప్రగతిని గురించి సమీక్షిస్తూ ప్రసంగం బ్యాంకి సహాయ కార్యక్రమం క్రింద 192 రక్షిత నీటి సరఫరా పథకాలను 2.92 కోట్ల ఖర్చుతో అమలుకు తీసుకోవడం జరిగిందని లెవీకింద 25 వేల టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని అన్నారు. ఇంతవరకు 1.16 లక్షల ఎకరాల బంజరు భూములను, ఇళ్ళ స్థలాలుగా 12396 మందికి భూమిని చేయడం జరిగిందని ఆయన చెప్పారు. కలెక్టర్ శ్రీ రే, ఇద్దరు స్వాతంత్ర్య యోధులు శ్రీ వెన్నెల కంటి రాఘవయ్య, సేక్ బాదుషాలకు తామ్ర పత్రాలను అందచేశారు. సైకిల్ రిక్షా పుల్లర్స్ కోఆపరేటివ్ సొసైటీకి చెందిన 20 మందికి విడివిడిగా 1050 రూపాయల ఖర్చుతో సైకిల్ రిక్షాలను పంపిణీ చేశారు. ఈ మొత్తంలో 700 రూపాయలను ప్రభుత్వం, మిగతా 350 రూపాయలను యూనియన్ బ్యాంకి భరిస్తాయి.

కలెక్టర్ శ్రీ యు. కె. రే ఏడుగురు వర్ణాంతర వివాహాలు చేసుకున్న నవ దంపతులు శ్రీ కె. బ్రహ్మయ్య (పద్మశాలి) కె. ప్రమీల (బ్రాహ్మణులు) పి. రాజేంద్రబాబు (గూడూరు విద్యుచ్ఛక్తి రివెన్యూ ఆఫీసు గుమాస్తా వన్నెటుల క్షత్రియ) పి. స్వతంత్ర (క్రిస్టియన్). పి. సుబ్బారావుయ్య, కట్టుబాపల్లి, నెల్లూరు జాలాకా (మంగలి) ఎస్. కె. నాగరాజమ్మ (హరిజన్), కె. హరకూర్మారావు (నెల్లూరు సి. టి. ఓ ఆఫీసు గుమాస్తా-వైశ్య) కె. హేమలత (హరిజన్) టి. వి. సుబ్బారావు (నెల్లూరు-వైశ్య) టి. పుష్పవేణి (యానాది), కొవూరు రత్నం, నెల్లూరు-(హరిజన్) కె. నాగరాజమ్మ (బ్రాహ్మణులు), సి.హెచ్. కృష్ణయ్య (నెల్లూరు కలెక్టరేట్ పర్సోనెల్ చాకలి) టి. కృష్ణవేణి (యానాది) వివాహాలు చేసుకోగా వారికి ప్రోత్సాహక బహుమతులు అందచేశారు.

నెల్లూరు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఆవరణలో మొన్న జరిగిన సభలో జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్, కలెక్టర్ పి ఏ (కోఆపరేషన్) పట్టణ ప్రముఖులు, రకరకాల సహకార సంస్థల సభ్యులకు ఇవ్వదూపిన ఆర్థికసహాయాన్ని వస్తురూపంలో పంపిణీ చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోను అయా అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

నెల్లూరు కలెక్టర్ శ్రీ యు. కె. రే ఇక్కడి కలెక్టరేట్ ముఖద్వారాన్ని మొన్న తిరిగి తెరవించారు. ఇటీవల అంగ్రీ ప్రమాదం తరువాత ఆ ద్వారానికి అడ్డంగా గోడ కట్టి దానిని మూసివేశారు. గోడను పడగొట్టించి ప్రవేశద్వారానికి వున్న అవరోధాన్ని తొలగించి దానిని పునరుద్ధరించారు.

తూర్పు గోదావరి జిల్లా స్విమ్మింగ్ ట్రయల్స్

ఈ నెల 18 వ తేదీన రాజమండ్రిలో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఆగస్టు 17—తూర్పు గోదావరి జిల్లా క్రీడామండలి ఆధ్వర్యాన ఈత పోటీలలో ట్రయల్స్ ఈ నెల 18 వ తేదీ నాయంత్రం మూడు గంటలకు రాజమండ్రిలోని నవభారత గుడుకులంలో జరుగుతాయని కలెక్టరు, క్రీడామండలి అధ్యక్షులు శ్రీ వి. గోవిందరాజన్ మొన్న ఇక్కడ పత్రికలవారికి చెప్పారు.

ఈ ట్రయల్స్‌లో ఎన్నిక చేసినవారిని ఈ నెల 24 న కర్నూలులో జరిగే రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు పంపుతారు. 12—14 ఏళ్ళమధ్య వయసు కలిగి, ఈ పోటీలలో అసక్తి కలవాడు 18 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు నవభారత గుడుకులంలో ఎస్. బి. ఎస్. హాకీ కోచ్ సాలమన్ ఆధ్వర్యాన్నమిని పాలెం, చిన్నదుపాలెం గ్రామాలలో నీటి ఆధారమైన అనుభవం, దానిలో నైపుణ్యంవున్నప్పటికి పేదలైన వ్యవసాయ కార్మికులు అనాస తోటలను పెంచుకొనలేక పోయేవారు. వ్యవసాయ కార్మికులు సొంతానికి అనాస తోటలు పెంచుకొనడానికి స్టేట్ బ్యాంకి సహాయం చేసింది. అందుకు అవసరమైన భూమిని సింహాచలం దేవస్థానంనుంచి కౌలుకు తీసుకుని కార్మికులకు తగు ఆర్థికసహాయం అందజేయడం జరిగింది.

ఈ పథకం క్రింద 255 మంది వ్యవసాయ కార్మికులకు సహాయం చేశారు.

పెట్రన్సరీ వ్యాక్సినేటర్‌గా విశాఖపట్నంలో పనిచేస్తూ నెలకు 200 రూపాయలు సంపాదించుకుంటున్న శ్రీ పి. వెంకటరమణ తాను ఎన్నడూ ఊహించని విధంగా ఈ ఏడు స్టేట్ బ్యాంకి సహాయంవల్ల నెలకు 600 నుంచి 700 రూపాయలు ఆర్జిస్తున్నారు. అతను పాడి పశువులను కొనుగోలు చేయడానికి స్టేట్‌బ్యాంకి 16 వేల రూపాయల ఋణం మంజూరు చేసింది.

సింహాచలంపద్ద అడవివరంలోని అనాస తోటలు

శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో సన్నకారు రైతులకు స్టేట్ బ్యాంకి సహాయం

విశాఖపట్నం, ఆగస్టు 17— విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో సన్నకారు, మధ్య తరగతి రైతులకు జాతీయంచేసిన బ్యాంకులు ముఖ్యంగా స్టేట్ బ్యాంకికి చెందిన వ్యవసాయాభివృద్ధిశాఖలు పెద్ద ఎత్తున సహాయం చేయడంతో గ్రామాల స్వరూపమే మారుతున్నది.

ఈ గ్రామాలలో సన్నకారు రైతులు ఇప్పటివరకు వడ్డీ వ్యాపారుల చేతులలో పెట్టు ఇబ్బందులు ఎదుర్కొంటూ వుండేవారు.

బ్యాంకుల నిబంధన ఇప్పుడు కనీస సంరక్షణా సౌకర్యాలు లేని గ్రామాలలో కూడా శాఖలను తెరవి బలహీన వర్గాలవారికి తోడ్పడుతూ వున్నారు.

మారుమూల గ్రామాలలో వున్న శాఖలలకు కూడా స్టేట్ బ్యాంకి ఋణాలు మంజూరుచేసింది.

శ్రీకాకుళం జిల్లాలోని శాఖలకు వున్న 103 గ్రామాలలోని 72 శాఖలకు సహకార సంఘాలలోను 21 సంఘాలకు వ్యవసాయాభివృద్ధి శాఖలు సహాయం అందజేశాయి. ఈ సంఘాలకు ఒక్కొక్కదానికి 77,700రూపాయలదాన్నున 18లక్షలు అందజేశారు. దీనివల్ల 2,385 మంది శాఖల్లకు ప్రయోజనం చేకూరింది.

శ్రీకాకుళం జిల్లాలో 60 గ్రామాలలో 3168 మంది సన్నకారు రైతులకు గత నాలుగున్నర సంవత్సరాలలో 50 లక్షల రూపాయల మేరకు స్టేట్ బ్యాంకి అభివృద్ధి శాఖలు ఋణం అందజేశాయి. ఇకపోతే మిగిలిన శాఖలో 1468 మంది సన్నకారు రైతులకు 22 లక్షల రూపాయలు ఋణం అందజేశారు.

విశాఖపట్నం జిల్లాలో స్టేట్ బ్యాంకి ద్రాంచీలు 118.22 లక్షల రూపాయల మేరకు ఋణం అందజేశాయి. 10580 మంది సన్నకారు రైతులకు రెండు వ్యవసాయాభివృద్ధి శాఖలు 90.5 లక్షల ఋణం అందజేశాయి.

వ్యవసాయ కార్మికులకు పునరావాసం కల్పించాలన్న ఉద్దేశంతో నిరకరగా లేని వ్యవసాయ కార్మికులకు దేశంలో మొట్ట మొదటిసారిగా స్టేట్ బ్యాంకికి చెందిన విశాఖపట్నం వ్యవసాయాభివృద్ధి శాఖ ఋణసహాయం చేసింది.

అనాస తోటలు

అనాస తోటలు పెంపకానికి అవసరమైన భూమి సింహాచలం దేవస్థానంనుంచి కౌలుకు తీసుకుని కార్మికులకు తగు ఆర్థికసహాయం అందజేయడం జరిగింది.

నెల్లూరు జిల్లాలో వ్యవసాయానికి 394 లక్షల మేరకు బ్యాంకుల ఋణాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, ఆగస్టు 17—బ్యాంకింగ్ అభివృద్ధికి చెందిన జిల్లా సంప్రతింపుల సంఘం సమావేశం ఇటీవల ఇక్కడ జిల్లా కలెక్టర్ శ్రీ యు. కె. రాయ్ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి జాతీయం చేసిన బ్యాంకుల ప్రాంచి మేనేజర్లు, అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించిన జిల్లా ఉద్యోగులు హాజరైనారు.

ఈ సమావేశంలో బ్యాంకులు పని చేస్తున్న తీరు గురించి చర్చించారు.

జిల్లాలో వ్యవసాయ ఋణాలక్రింద స్టేట్‌బ్యాంకి 1.52 కోట్లు, సిండికేట్ బ్యాంకి 65 లక్షలు, సెంట్రల్ బ్యాంకి 25 లక్షలు, యూనియన్ బ్యాంకి 50 లక్షలు, ఆంధ్రబ్యాంకి 42 లక్షలు, ఓవర్సీస్ బ్యాంకి 25 లక్షలు, కెనరా బ్యాంకి 15 లక్షలు- అందజేసినట్టు వెల్లడైనది.

బ్యాంకింగ్ సౌకర్యాలను విస్తృత పరచడానికి సిండికేట్ బ్యాంకి, స్టేట్ బ్యాంకి, ఆంధ్ర బ్యాంకి, యూనియన్ బ్యాంకి తమ శాఖలను పడుగనగా సీతారామపురం, కావిచేడు, కోవూరు, నార్తరాజు పాలెంలో తెరవనున్నారు.

సంప్రతింపుల సంఘానికి తెలియకుండా ఏ బ్యాంకి ఏ గ్రామాన్ని అడాప్టు చేసుకొనవాదని జిల్లా కలెక్టరు చెప్పారు.

జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ శ్రీ సోమేశ్వరశర్మ మాట్లాడుతూ ఋణాలను మంజూరు చేయడంలోను, వాటిని తిరిగి వసూలు చేయడంలోను నెల్లూరు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి రాష్ట్రంలో మూడవ స్థానం ఆక్రమించినట్టు చెప్పారు.

ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ డైరెక్టరు శ్రీ బంగారురాజు మాట్లాడుతూ ఈ ఏడాది నెల్లూరు జిల్లాలో 38 స్వయం ఉపాధి కల్పన పథకాలు మంజూరు చేసినట్టు తెలియజేశారు.

పేగూడు, తీపవరం, అయ్యపరెడ్డి పాలెం, చిన్నదుపాలెం గ్రామాలలో నీటి అభివృద్ధి పథకాలను త్వరగా పూర్తి చేయడానికి ఋణాలను సమర్థవంతంగా తగు శ్రద్ధ గైకొనాలని బ్యాంకర్లకు కలెక్టర్ శ్రీ యు. కె. రాయ్ సలహా ఇచ్చారు.

గిరిజనుల ఆశ్రమ పాఠశాల దుస్థితి

విశాఖపట్టణం, ఆగస్టు 17—

గిరిజనుల అభివృద్ధి పథకం క్రింద అనంతగిరిలో నెలకొల్పిన ఆశ్రమ స్కూల్‌ను కూడా మంత్రి శ్రీ పురుషోత్తమ రెడ్డి సందర్శించారు.

ఆ స్కూల్ పరిస్థితి మంత్రికి తీవ్ర ఆందోళన కలిగించింది. పూరి పాకలలో వున్న ఆ స్కూల్‌లో, ఒకే గదిలో ఒక సారి నాలుగు క్లాసులు నడపడం చూసిన మంత్రి తన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు.

గూడూరులో నైట్ పోస్టాఫీసుకు ప్రముఖుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, ఆగస్టు 17— గూడూరులో నైట్ పోస్టాఫీసు సౌకర్యాలు కల్పించాలని నెల్లూరు పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీ వి. ఆర్. చలపతిరావుకు గూడూరు పట్టణానికి చెందిన పెక్కు వాణిజ్య సంస్థలు, పలువురు పుర ప్రముఖులు విజ్ఞప్తి చేశారు.

పట్టణంలో వ్యాపారాన్ని, యాత్రికులను దృష్టిలో పుంచుకొని ఈ సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. గూడూరు హెడ్ పోస్టాఫీసులో డెలివరీ సిబ్బందిని పెంచాలని, టెలిగ్రాఫిక్ ప్రాంచి పనివేళలను రాత్రి పదిగంటల వరకు పెంచాలని కూడా వారు కోరారు.

"ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను మహిళలు చేపట్టాలి"

గూడూరు సభలో మంత్రి శీలక్ష్మీదేవి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, ఆగస్టు 17— గ్రామీణ ప్రాంతాలలోని మహిళామండలులు ఆర్థికాభివృద్ధి పథకాలను చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రికి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి విజ్ఞప్తిచేశారు.

అంతర్జాతీయ మహిళా సంవత్సరోత్సవాల సందర్భంలో గూడూరు పంచాయతీసమితి ఆధ్వర్యాన జరిగిన మహిళా ఉత్సవాల ముగింపు సందర్భంలో శ్రీమతి లక్ష్మీదేవి ప్రసంగిస్తూ వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న సహాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొనాలని ఉద్బోధించారు.

సభకు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ సి. సి. ఆర్. గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ విద్య, కుటుంబ నియంత్రణ, సంఘంలో మహిళల స్థాయి మొదలగు అంశాల గురించి శ్రీమతి పి. లక్ష్మీమదన్ మోహన్, శ్రీమతి ఆర్. దమయంతి, శ్రీమతి కె. దేవి, శ్రీమతి కె. కమల ప్రభృతులు ప్రసంగించారు.

పోటీలలో గెలుపొందిన తిప్పర ప్పాడు, నాయుడుపేట మహిళామండలులకు మంత్రిణి బహుమతులు అందజేశారు.

బి. డి. ఓ. శ్రీ కె. సుందర్‌సింగ్ వందన సమర్పణచేశారు.

చిల్డ్రన్స్ హోమ్‌కు శంకుస్థాపన

గూడూరులో 75 వేల రూపాయల వ్యయంతో నిర్మించనున్న "చిల్డ్రన్స్ హోమ్"కు మంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి ప్రారంభోత్సవంచేశారు.

"చిల్డ్రన్స్ హోమ్" భవనాన్ని పరోక్షంగా నిర్మించాలని కోరుతూ పెక్కుక్రీడా సంస్థలు మంత్రికి మెమొరాండం ఇచ్చాయి.

ఆంధ్ర మహిళామండలిలో ప్రసంగం

ఆంధ్ర మహిళామండలి సమావేశంలో ప్రసంగిస్తూ వర్కింగ్ ఉమన్ హాస్టల్స్ నిర్వహణకు స్వచ్ఛంద సేవాసంస్థలు ముందుకు రావాలని శ్రీమతి లక్ష్మీదేవి విజ్ఞప్తి చేశారు.

వివిధ రంగాలలో ఈ మహిళామండలి చేస్తున్న సేవలను శ్రీమతి లక్ష్మీదేవి ప్రశంసించారు.

సభకు మండలి అధ్యక్షురాలు శ్రీమతి దొడ్ల దేవకీ భాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీమతి పి. లక్ష్మీ మదనమోహన్ నివేదిక సమర్పిస్తూ తమ మండలి భవన నిర్మాణానికి గ్రాంటు మంజూరుచేయాలని విజ్ఞప్తి చేశారు.



విశాఖ స్టేట్‌బ్యాంకి అప్ ఇండియా ఋణసహాయం చేసిన స్థలం ఉపాధి పథకంకింద స్థాపించిన పాడి పరిశ్రమ. ఈ పథకంకింద సహాయం పొందిన శ్రీ పి. వెంకటరమణను ఫొటోలో చూడవచ్చు

ప్రజా జీవితంలో క్రమశిక్షణ అవసరం

స్వాతంత్ర్యోత్సవంలో తూర్పు గోదావరి కలెక్టరు ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఆగస్టు 17 — అత్యవసర పరిస్థితి ప్రకటన తర్వాత కాకినాడ పట్టణంలో తొలి స్వాతంత్ర్య దినోత్సవాలు క్రమశిక్షణలో మొన్న జరిగాయి. ఈ ఉత్సవాలు క్రమశిక్షణపట్ల ప్రజలకు శ్రద్ధ సక్తులు కలిగించాయి.

పి. ఆర్. గవర్నమెంట్ కళాశాలలో జరిగిన అధికార ఉత్సవంలో పోలీసుల గౌరవాభివందనాన్ని తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ వి. గోవిందరాజన్ స్వీకరించి ప్రజలు క్రమశిక్షణను అలవరచుకొని విధుల నిర్వహణ పట్ల శ్రద్ధ పెంపొందించుకోవాలని ఉద్బోధించారు. దేశంలో అన్ని రంగాలలో క్రమశిక్షణను పెంపొందించడమే అత్యవసర పరిస్థితి ప్రకటన లక్ష్యం అని ఆయన వివరించారు. ప్రధాన మంత్రి ప్రకటించిన అభ్యున్నతి కార్యక్రమాలను అమలు జరపడానికి అవరోధాలు కల్పించే అభివృద్ధి విరోధక సంఘ విద్రోహ శక్తులపై కఠిన చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. ఈ జిల్లాలో ఇంతవరకు 3000 మంది హరిజన కుటుంబాలకు నివేశన స్థలాలు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఈ నెలాఖరుకు హరిజనులకు 3000 నివేశన స్థలాల పట్టాలను ఇస్తారని కలెక్టరు చెప్పారు. ఈ జిల్లాలో హరిజనులకు నివేశన స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం 18 లక్షల రూపాయలు కేటాయించిందని, హరిజనులకు సకల సౌకర్యాలు కల్పించడానికి షెడ్యూల్డు తరగతుల సహకారసంఘం కాయకష్టం కృషిచేస్తున్నదని ఆయన చెప్పారు.

క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న డాక్టరు ద్రోణంరాజు కృష్ణమూర్తికి జిల్లా కలెక్టరు తామ్రపత్రం బహూకరించారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో బాస్కెట్ బాల్‌పోటీలో పాల్గొని కుమారి జి. ఎ. సుపంగళి రజని జోషీ, ఎమ్. శాంతకుమారికి, హాకీ పోటీలలో గెలుపొందిన కె. సంజీవరావు, ఎమ్. అప్పారావుకు కలెక్టరు అందజేశారు.

పి.ఆర్. కాలేజి గ్రౌండ్స్, ఆఫీసర్స్ క్లబ్‌లతో కలెక్టరు శ్రీ గోవిందరాజన్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఆయా సభలలో రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ కె. చంద్రశేఖరరావు, ఆఫీసర్స్ క్లబ్ కార్యదర్శి శ్రీ శ్రీరామమూర్తి కలెక్టరుకు స్వాగతం చెప్పారు.

కాంగ్రెసు కార్యాలయంలో స్వాతంత్ర్యోత్సవం

కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్యోత్సవంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి పూర్వజ్ఞ చైర్మన్ శ్రీ తోట రామస్వామి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రేమళ్ళ తిరపతిరావు, పట్టణకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తల్లాప్రగడ రామచంద్రరావు, శ్రీపాలధుమ్మి జనార్దనరావు, పుర పాలక సంఘం మాజీసభ్యుడు శ్రీ గంగాధరుల గాంధి ప్రసంగించారు.

ఉపాధ్యాయులకు నెలల తరబడి జీతాలు రాని స్థితి

—కాకినాడ విద్యాగోష్ఠిలో ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఆగస్టు 17— ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయ సంస్థలన్నీ ఏకీకృతమై ఉపాధ్యాయుల సమస్యలతోపాటు, విద్యా స్థాయి అభివృద్ధి, తదితర కార్యక్రమాలను చేపట్టి విద్యార్థులను తీర్చిదిద్దవలెనని ఇటీవల ఇక్కడి రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్తు తూర్పు గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యాన జరిగిన విద్యాగోష్ఠి విజ్ఞప్తి చేసినది.

కాకినాడలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సుమారు అయిదు వందల మంది వాల్గొన్నారు.

జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ మారెళ్ళపూడి వీరభద్రరావు వందన సమర్పణం చేశారు.

రాష్ట్ర పరిషత్తుకు కొత్త అధ్యక్ష, కార్యదర్శులు

కాకినాడ, ఆగస్టు 17—రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్తు కార్యవర్గం సమావేశం ఇటీవల ఇక్కడ జరిగినది. సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. ఎస్. పల్లిభాస్కరరావు అధ్యక్షత వహించారు.

సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ సి. సీతారామరెడ్డి, శ్రీ వి. ప్రభాకరరావు రాజీనామా లేఖలను వీరు ఆమోదించారు సంస్థకు చేసిన సేవలను అభినందించిన కొత్తగా కాకినాడలో సభ్యులు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావును అధ్యక్షులుగాను, శ్రీ వి. ఉమంగరావును ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ప్రత్యేక ఆహ్వానితులుగా ఎం.ఎల్.సి. శ్రీ దండు శివరామరాజు పాల్గొని తమ సంపూర్ణసహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

సర్వశ్రీ పిన్నా వెంకటేశ్వరరావు, వి. నాగభూషణంచెట్టి, బుర్రా సుబ్రహ్మణ్యం, యడపల్లి వెంకటశర్మ, ఎస్. డి. వి. రాయలు, రామచంద్రరెడ్డి, బిహెచ్. శివరామశాస్త్రి, బి. రత్నరాజు, ప్రభృతులు మాట్లాడారు. శ్రీ మారెళ్ళపూడి వీరభద్రరావు వందన సమర్పణం చేశారు.

సరసరావుపేటలో దొంగతనం

సరసరావుపేట, ఆగస్టు 17— గుంటూరు జిల్లా సరసరావుపేటలో మొన్న రాత్రి విద్యుచ్ఛక్తి శాఖ అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం ఇంటి దొంగదారిపడి సుమారు పది వేల రూపాయల విలువగల వెండి, బంగారు ఆభరణాలను, వస్త్రాలను దోచుకుపోయారు.

దొంగల ఆచూకీ కోసం విజయవాడ నుంచి పోలీసు దుక్కలను రప్పించారు. దర్యాప్తు జరుగుతున్నది.



డిస్ట్రిబ్యూటర్లు :

మెస్సర్స్ క్రిసి కెమికల్ ఏజెన్సీస్,
33-12-41, దంగేడి నారాయణస్వామి స్ట్రీట్,
ఊర్వశి థియేటరు వద్ద,
రాజమండ్రి.
మెస్సర్స్ శ్రీ రాజేశ్వరి ట్రేడిర్స్,
27-23-298, గోపా

Kilowatt-hour

ఎనర్జీ మీటర్లు
సింగిల్ ఫేజు అండ్ పోలీ ఫేజు

అన్ని కెపాసిటీలలోనూ ఎక్స్-స్టాకు నుంచి లభించును.

★

ఆసక్తికల డీలర్లు మా ఫ్యాక్టరీ నుంచి లేదా ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్ల నుంచి మాత్రమే కొనుగోలు చేయండి.

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్

సనత్‌నగర్ — హైదరాబాద్-500 018-ఆం.ప్ర.
రెజి. నెం. 21331-4

PROPRIETORS:
ELECTRIC CONSTRUCTION & EQUIPMENT CO. LTD. HYDERABAD.

అన్ని E.C.E. మీటర్లకు

లక్ష్మీ ట్రేడ్ కార్పొరేషన్,

ఏలూరు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2 ఫోను: 61453
వారిని సంప్రతించండి.

ఆంధ్రా, రాయలసీమ ఏరియాలకు డీలర్లు కావలెను.

కృష్ణా జిల్లాలో క్రీడలలో శిక్షణ

విజయవాడ, ఆగస్టు 17— కృష్ణా జిల్లా క్రీడాపండరి వివిధ క్రీడలలో శిక్షణ శిబిరాలు నిర్వహించాలని నిర్ణయించింది.

18 వ తేదీ నుంచి విజయవాడ మున్సిపల్ స్టేడియంలో టేబిల్ టెన్నిస్, గొడవర్రులో కో-కో, 25 వ తేది నుంచి నాగాయలంకలో కబడ్డీ శిక్షణ శిబిరాలు నిర్వహించాలని సంకల్పించినట్టు జిల్లా క్రీడాపండరి కార్యదర్శి శ్రీ ఎం.నిహాల్ పున్నయ్య చౌదరి తెలియజేస్తున్నారు.

టేబుల్ టెన్నిస్‌లో శిక్షణకు శ్రీ సుబ్బారావును, కో-కోలో శిక్షణకు శ్రీ జి. వెంకటేశ్వరరావు, కబడ్డీకి శ్రీ ఎస్. నాగేశ్వరరావులను ఆంధ్ర ప్రదేశ్ క్రీడా పండరి పంపినట్టు ఆయన పేర్కొన్నారు.

శిక్షణ పొందగోరు బాలబాలికలు జిల్లా క్రీడాపండరి కార్యదర్శిని, గొడవర్రు, నాగాయలంక జిల్లా పరిషత్తు హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులను సంప్రతిందవచ్చునని ఆయన అప్రకటనతో పేర్కొన్నారు.

నది వరదలో 11 మంది దుర్మరణం

అల్మోరా, ఆగస్టు 17— బాగేశ్వర్ తహసీల్‌లోని దహూర్ గ్రామంలో చిన్న నది ఒకటి పొంగిన ఎర్రవసానంగా మూడు ఇళ్ళు కొట్టుకుపోయాయి. ముగ్గురున్న కుటుంబంలో సహా 11 మందివరణించారు. ఇళ్ళు కాలూకు రాళ్ళు కింద నుంచి ఇంతవరకు మూడు శవాలనుబయటికి తీశారు.

మధికలోప్రజలకు ఇష్టమైన ఫ్రండ్స్, బియస్సి, సియస్సి బ్రాడ్ బ్రాండ్ చెప్పులకు
ఫ్రండ్స్ షూకంపెనీకి దయచేయండి.

క్రీడా బిరామం

పురుషుల జాతీయ సింగిల్ క్యారమ్స్ పోటీ

మహారాష్ట్రికు ఛాంపియన్‌షిప్

పద్రాసు, ఆగస్టు 17— పురుషుల జాతీయ సింగిల్స్ ఛాంపియన్ షిప్‌ను తమిళనాడుకు చెందిన ఎజీర్ సుల్తాన్ కోల్పోయింది.

ఇక్కడ జరుగుతున్న అంతర్రాష్ట్ర క్యారమ్ ఛాంపియన్‌షిప్ క్వార్టర్ ఫైనల్ పోటీలో మహారాష్ట్రికు చెందిన ఖాదిర్ ఖాన్ 0-29, 29-3, 29-28 స్కోరుతో తమిళనాడు ఆటగాణ్ణి ఓడించాడు.

చంద్రా మెమోరియల్ సీనియర్ ఫుట్‌బాల్ పోటీలు

కలకత్తా, ఆగస్టు 17— ఇక్కడ జరుగుతున్న సీనియర్ ఫుట్‌బాల్ పోటీలలో మోహన్‌బగన్ జట్టు 4-1 స్కోరుతో విజయం సాధించింది.

చంద్ర మెమోరియల్ జట్టు ఒక్క గోలు మాత్రమే చేసింది.

క్రీడాకారుని దుర్మరణం

బెంగుళూరు ఆగస్టు 17— ప్రస్తుతం జరుగనున్న కర్ణాటక 1001 మైళ్ళ మోటారు పోటీలో పాల్గొంటున్న శ్రీ ఆర్. బి. ప్రసాద్ నిన్న హుబ్లీలోని కె.ఎమ్.జి. ఆస్పత్రిలో మరణించాడు.

శ్రీ ప్రసాద్ నడుపుతున్న కారు హులకోటి గ్రామం వద్ద ప్రమాదానికి గురైంది.

శ్రీలంక హాకీ జట్టు విజయం

తంజావూర్ ఆగస్టు 17— ప్రస్తుతం దేశంలో పర్యటించుతున్న శ్రీలంక హాకీ జట్టు నిన్న ఇక్కడ జరిగిన ఎగ్జిబిషన్ హాలులో హాకీ పోటీలో విజయం సాధించింది.

తంజావూర్ జిల్లా ఎలెవన్ జట్టు ఈ పోటీలో ఒక్క గోలు కూడా చేయలేదు.

కొల్హాపూరు గూడ్సుషెడ్‌కు చెందిన ఒక గుమాస్తానురవాణా ఛార్జీలను వసూలు చేయకుండా రైల్వే ఆవరణనుంచి వస్తువులను తీసికొని వెళ్ళడానికి అనుమతించినందుకు సస్పెండుచేసినట్టు హిందీ వార్త.

ఆకాశవాణి

మంగళవారం, ఆగస్టు 19

విజయవాడ

ఉ॥ 6-05 భక్తిరంజని, దేశభక్తి గేయం, రామదాసు కీర్తనలు, ఆంజనేయ స్తుతి, 7-30 సిల్మ్ సంగీతం భక్తిగీతాలు, 7-45 సుప్రభాతసంగీత్, 8-20 కె. యల్ల మందరాజు: వయొలిన్, మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు, 12-05 కె. యల్ల మందరాజు: వయొలిన్, 1-20 చిత్రతరంగిణి, 1-30 వనితావాణి శ్రీలకొరకు క్రమం, 2-10 ఉన్నత పాఠశాలలకు, సా॥ 7-55 చెణుకులు, 8-00 నాటకం హైదరాబాద్‌నుండి రిలే, 8-30 వాద్యసంగీతం, 9-45 లలిత సంగీతం, 10-00 ద్రౌపది స్వయంవరం, కథాకాలక్షేపం కథకులు: ఎ. గుడ్రహ్మగుప్త.

హైదరాబాద్—ఎ

ఉ॥ 6-10 భక్తిరంజని శ్రీరామనవం, సంప్రదాయ కీర్తనలు, 7-30 చిత్రసీమ, 7-45 సంగీతసుధ బి.ఎస్. రాజా అయ్యంగార్: గాత్రం, మ॥ 11-45 ఉన్నత పాఠశాలలు, 12-05 ఎ. కె. సి. నటరాజన్: క్లారినెట్, 1-10 చిత్రసీమ, 2-10 ఉన్నత పాఠశాలలకు, సా॥ 5-30 వి.ఆర్.ధనం: గాత్రం, 7-15 గ్రామస్థుల రేడియోగోష్ఠి ప్రత్యుత్తరవేదిక 'కోళ్ళమేత తీసుకోవలసిన జాగ్రత్తలు' డా॥ సుబ్రహ్మణ్యంతో పరిచయం, 7-55 చెణుకులు, 8-00 ఆకాశజ్యోతి నాటిక, ఎం.సి.పి. శశిధర్, 8-30 మీటకోరినపాటలు, 9-15 'దేశంలో విజ్ఞానప్రగతి' డా॥ ఎన్. వి. సుబ్బారావు ప్రసంగం, 9-45 సిల్మ్‌ట్యూన్లు, 10-00 వి. ఆర్. ధనం: గాత్రం.

హైదరాబాద్—బి

ఉ॥ 9-00 శాస్త్రీయసంగీత్, మ॥ 2-30 శ్రీల కార్యక్రమం(హిందీ)విదుషీ విశాఖ 2 వ భాగం, సా॥ 8-05 గిరిజన్ కల్యాణ్ బార్, 8-25 వాద్యసంగీత్.

యువవాణి: ఉ॥ 7-05 కర్ణాటక సంగీతం వై. వి. సీతాలక్ష్మి: గాత్రం, 7-50 రేడియో కళాశాల, చిత్ర సీమ, 7-05 రంగులతెర, చిత్రసీమ, క్రీడాలోకం.

విశాఖపట్టణం

ఉ॥ 6-05 భక్తిరంజని సౌందర్య లహరి, కబీర్‌భజన్, 9-30 పుష్పాంజలి భక్తిగేయాలు, 7-30 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం: గాత్రం, 7-45 ఆరాధన, 12-05 మధుమంజరి, 12-40 కార్మికుల కార్యక్రమం విశాఖపట్టణం సెంట్రల్ తెలుగు రూపకం, 1-20 మధురిమ, సా॥ 6-15 స్థానిక ప్రకటనలు, 8-30 స్వరమాలిక.

కడప

ఉ॥ 7-30 చిత్రాంజలి, 7-45 సంగీతామృతం, మ॥ 1-10 చిత్రజగత్తు, సా॥ 5-30 ఎమ్. రాధా శ్రీహరి: గాత్రం, 8-30 అలిమేలు: శ్రోతలకోరినపాటలు.

ఖమ్మంజిల్లాలో ఆటల పోటీలు

సెప్టెంబర్, డిసెంబర్‌లలో జరపడానికి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, ఆగస్టు 17— 1975 సెప్టెంబర్, డిసెంబర్ నెలలలో ఆటల పోటీలు నిర్వహించాలని ఖమ్మంజిల్లా క్రీడాపండరి నిర్ణయించింది.

సెప్టెంబర్ 26 నుంచి డిసెంబర్ 30వ తేదీవరకు జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా స్థాయి జట్టులను పంపాలని కూడా క్రీడాపండరి నిర్ణయించింది. రజతవార్షిక రాష్ట్ర స్థాయి బాల్‌బాల్ పోటీలు అక్టోబర్ 3 నుంచి 5 తేదీ వరకు ఖమ్మంలో జరుగుతాయి.

తాలూకా స్థాయిలో పోటీలు జరపడానికి కమిటీలను ఏర్పాటుచేశారు.

4 వ వారం
అప్పు — కడప

త్వరలో . గౌరి — [illegible]
శ్రీదేవి 70 ఎం.ఎం.-కర్నూలు
ప్రభాకర్ — ఆవోని
—చిత్రభారతి రిలీజ్,

సిద్ధార్థ కళాశాల

సిద్ధార్థ నగర్, మొగల్‌రాజపురం, విజయవాడ-10.

నిర్వాహకులు : అకాడమి ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్

మొదటి సంవత్సరం బి. కామ్., బి. ఏ. లలో ప్రవేశమునకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ 27-8-75 వరకు పొడిగింపబడినది. దరఖాస్తు ఫారములను కళాశాల ఆఫీసులో రు. 5-00 రొక్కముగా చెల్లించి గాని, లేదా రు.5-50 ప్రిన్సిపాల్ పేర మనియార్డరుచేసిగాని పొందవచ్చును.

అన్నే రాధాకృష్ణమూర్తి, ప్రిన్సిపాల్.

ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

కార్టూనిస్టుల ప్రత్యేక సంచిక

వినాయక చవితి సంచిక (12-9-75) కార్టూన్ల ప్రత్యేక సంచికగా ప్రచురింప నిశ్చయించాము. తెలుగునాడులోని కార్టూనిస్టులు ఈ ప్రకటనను ఆహ్వానంగా భావించి రెండేసి మంచి కార్టూన్లు, తమ ఫోటో జీవిత వివరాలతో "ఎడిటర్", ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, పోస్టుబాక్సు నెం. 712, విజయవాడ-10 అను చిరునామాకు వెంటనే పంపగోరుతున్నాము.

— ఎడిటర్

ది ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్

వెంకటరాయపురం
తణుకు — 534211

టెండరు నోటీసు

మా తణుకు, కొవ్వూరు ఫ్యాక్టరీలనుండి తయారగు వివిధ రకము లైన కెమికల్సు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రములలోగల ఫ్యాక్టరీలకు రవాణాచేయుటకు పిలువబడిన టెండర్లు సెప్టెంబరు 15 వ తేదీలోగా మా ఆఫీసునకు చేరవలెను. టెండరు ఫారములు సెప్టెంబరు 10 వ తేదీవరకు మా ఆఫీసునుండి పొందవచ్చును.

వి. బి. పూర్ణయ్య,
చీఫ్ ఎగ్జిక్యూటివ్.

వైద్య నిపుణుల రాక!

చర్మ వ్యాధులు అస్మా సరముల బలహీనత నిపుణులు.

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజు గారు (ఆర్. ఎం. పి. (ఇండి) ఎస్. ఎం. పి.) క్రింది కేంద్రములకు ప్రతినెల వస్తున్నారు. తామర, దద్దుర్లు, తెల్లచుక్కలు, మేహవ్రణాలు, నవచేహం, అస్మా, దగ్గు, రొమ్ము పడిశం, సిరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత అంతం లేని వారు వెంటనే మా వైద్యుని సంప్రదించి సందులు పుచ్చుకొనండి.

సంప్రదించు వేళలు : ఉ॥ 8-00 నుండి 12-00, సా॥ 2-00 నుండి 4-00వరకు

ప్రతి నెల	
18 & 19	హైదరాబాద్—తాజ్‌మహల్ హోటల్, అబిడ్ రోడ్.
20	విశాఖపట్నం—హోటల్ ఊటీ.
21	రాజమండ్రి—శాంతినివాస్, మెయిన్ రోడ్.
22	తాడేపల్లిగూడెం—శాంతినివాస్ హోటల్, రైల్వేస్టేషన్ ఎదురుగా
23	విజయవాడ—మోడరన్ కేఫ్, సాయిరంగం రోడ్
24	గుంటూరు—ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25	నెల్లూరు—శ్రీ కోమల లాడ్జి, జె. జి. పీపి.
26	తిరుపతి—హోటల్ కీర్తన్, రైల్వే స్టేషన్ దగ్గర.
27	మద్రాస్—ఉడ్‌లాండ్స్ హోటల్, రాయపేట.

KARTHIKEYA VAIDYASALAI, PALANI-624601, Tamilnadu

గ్రోమోర్‌లో గల పోషకపదార్థాలను లెఖ్ఖపెట్టి చూడండి



గ్రోమోర్ పోషకపదార్థాలను అత్యధిక పాళ్లలో కలిగి అధిక దిగుబడులను యివ్వగల కాంప్లెక్స్ ఎరువులని గమనించ గలరు

గ్రోమోర్ 28-28-0 మరియు గ్రోమోర్ 14-35-14 మీకు మంచి ఫలితాలను ఇవ్వగలవు-ఎందువల్లనంటే

* ప్రతి గ్రోమోర్ బస్తాలోనూ పోషక పదార్థాల సంఖ్య ఎక్కువ. నత్రజని భాస్వరము అధిక పాళ్లలోను మరియు సమ పాళ్లలోను కలిగి తయారుకాబడుచున్న ముఖ్యమైన కాంప్లెక్స్ ఎరువు గ్రోమోర్ 28-28-0. ఇందులోగల మొత్తం పోషక పదార్థముల విలువ 56 శాతం.

అధిక పాళ్లలో ఫాస్ఫేటు కలిగినటువంటి మంచి కాంప్లెక్స్ ఎరువు గ్రోమోర్ 14-35-14. ఇందులోగల మొత్తం పోషకాహార విలువ 63 శాతం.

* పోషకపదార్థాలను అత్యధిక పాళ్లలో కలిగి వున్నందువల్ల వేయవలసిన గ్రోమోర్ మోతాదులు తక్కువ. కాబట్టి రవాణాకు, నిల్వ చేయుటకు మరియు పొలములో వేయుటకు అగు ఖర్చులలో అదా చేయవచ్చు.

* గ్రోమోర్ గుళికల రూపంలో వున్నందువల్ల సులభంగా, వృధాకాకుండా పొలంలో వెదజల్లుటకు, గొర్రుతోనూ యితరత్రా వేయుటకు వీలవుతుంది కాబట్టి కూలీలకగు ఖర్చుమీద అదా చేయవచ్చు.

* గ్రోమోర్‌లో గల నత్రజని, ఫాస్ఫేటు ఎక్కువగా నీటిలో కరిగేందుకు దూరంగా వ్యాప్తిచెందేందుకు తోడ్పడుతుంది కాబట్టి మొక్కల వేళ్లు త్వరితంగా అభివృద్ధి చెంది భూమిలోని పోషక పదార్థాలను, నీటిని సమర్థవంతంగా వినియోగించుకోగలవు.

* ఏ విధంగా చూచినా కూడా గ్రోమోర్ ఎరువులు మంచి ఫలితాన్ని లాభాలను చేకూర్చుతాయి.

వ్యవసాయ విషయాలలో ఉచిత సంహాలకు వ్రాయండి:
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003

AIYARS-CF-525 TL

మీరు ఒక్క సారి బ్లాక్ నైట్ ఎంచుకుంటే ఇక ఎంచుకోడానికి మరొకటి ఉండదు

దీనిని సేవించే వారిని అడగండి. అద్భుతమైన దాని గురించి, చక్కటి దాని తయారీ గురించి వారు తెగపొగడుతారు. మరింతగా కావాలని ఉవ్విళ్ళూరుతారు. రండి! దాని ఆనందంలో చిందులు త్రొక్కండి. దాని సంతృప్తిలో స్నానమాడండి. దానితోబాటే ఉండిపోతారు; ఎల్లప్పుడూ. బ్లాక్ నైట్‌కి ఎప్పుడూ ప్రత్యేకత ఉంది. సర్వోన్నమైంది.

మోహన్ మికిన్ బ్రూయిరీస్ లిమిటెడ్, స్థాపితం 1855

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor : Narla Venkateswara Rao. Resident Editor : Nandury Ramamohana Rao